SRI GAYATRI AYURVEDIC MULTI SPECIALITY CENTRE
GIAYS
శ్రీ గాయత్రి ఆయుర్వేదిక్ మల్టీస్పెషాలిటీ సెంటర్
D.No. 58-15-124, Santhinagar, NAD 'x' Road, Visakhapatnam-530016. Ph : 9247011553
Email: srigayatriayurvedavskp@gmail.com

APTEL RNI NO: 62061/2015

# వార్తావళి

తెలుగు దినపత్రిక

వివాహ మరియు గృహ సంబంధమైన శుభ ముహూర్తములు మరియు పుట్టిన తేది, సమయం, పుట్టిన ప్రాంతం నక్షత్రములు బట్టి జాతకములు వ్రాయబడును
బులుసు వెంకట సుబ్రహ్మణ్యం
M.A. Astrology
#135/B,Sector-3, Ukkunagaram, Vizag-32
e*mail : bulusu333@gmail.com
Ph : 70320 34001, 85001 59006

విశాఖపట్నం : శనివారం 19 సెప్టెంబర్ 2020 | ఎడిటర్ : బులుసు వెంకట సుబ్రహ్మణ్యం | VAARTAVALI TELUGU DAILY | పేజీలు : 8 | రూ. 1.00 | సంపుటి 5 | సంచిక 210

## గూగుల్ ప్లేస్టోర్ నుంచి పేటీఎం తొలగింపు



ప్రముఖ డిజిటల్ పేమెంట్స్ సంస్థ పేటీఎంను గూగుల్ తన ప్లేస్టోర్ నుంచి శుక్రవారం తొలగించింది. పేటీఎంతో పాటు పేటీఎం ఫస్ట్ గేమ్స్‌ను కూడా తీసివేసింది. పేటీఎం బిజినెస్, పేటీఎం మాల్, పేటీఎం మనీ యాప్స్ మాత్రం యథావిధిగా అందుబాటులో ఉన్నాయి. గ్యాంబ్లింగ్ నిబంధనలు ఉల్లంఘించిన నేపథ్యంలో గూగుల్ ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఇది వరకే పేటీఎంకు గూగుల్ నోటీసులు జారీ చేసిందని, తరచూ నిబంధనలు ఉల్లంఘించడంతో తాజాగా చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. గూగుల్ నిబంధనల ప్రకారం.. ఎలాంటి జూదాలు, ఆన్‌లైన్ బెట్టింగులు నిర్వహించకూడదు. కానీ, పేటీఎం, పేటీఎం ఫస్ట్‌గేమ్ యాప్స్ ద్వారా ఫాంటసీ క్రికెట్ సేవలను ప్రారంభించింది. జూదాన్ని ప్రోత్సహించేదిగా ఈ చర్య ఉండడంతో గూగుల్ ఈ నిర్ణయం తీసుకుంది. గూగుల్ ప్లే స్టోర్ నుంచి తొలగించడంపై పేటీఎం స్పందించింది. గూగుల్ ప్లేలో ప్రస్తుతానికి పేటీఎం ఆండ్రాయిడ్ యాప్ కొత్తగా డౌన్‌లోడ్ చేసుకోవడానికి, అప్‌డేట్ చేసుకోవడానికి అందుబాటులో లేదని పేర్కొంది. త్వరలో మళ్లీ సేవలు ప్రారంభమవుతాయని తెలిపింది.

## వైఎస్సార్ ఆరోగ్య ఆసరా కింద ప్రోత్సాహకం పెంపు



**తాడేపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 18 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. వైఎస్సార్ ఆరోగ్య ఆసరా కింద ప్రోత్సాహకం పెంచుతున్నట్లు ప్రకటించారు. సాధారణ ప్రసవానికి ప్రస్తుతం ఇస్తున్న 3వేల రూపాయల ప్రోత్సాహకాన్ని 5వేల రూపాయలకు, సిజేరిన్ ప్రసవానికి సంబంధించి ప్రోత్సాహకాన్ని 1000 నుంచి 3 వేల రూపాయలకు పెంచుతూ శుక్రవారం నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఆస్పత్రి సేవలు అధ్వాన్నంగా ఉన్న జిల్లాలపై దృష్టి పెట్టాలని, రెండు వారాల్లో పరిస్థితి మెరుగు పడాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ఆస్పత్రుల్లో అన్ని నిబంధనలు పాటించాలని, 6 నెలల తర్వాత పరిస్థితులు మెరుగుపడకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాల్లో ఆరోగ్య శ్రీ కో ఆర్డినేషన్ బాధ్యతలు ఇక నుంచి జేసీలకి అప్పజెప్పాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం



తెలుగు రాష్ట్రాలలో భారీగా వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే. ఈ నెల 20వ తేదీన ఆదివారం నాడు బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశాలు ఉన్నదని, ఇప్పటికే కురుస్తున్న వర్షాలకు తోడు, కొత్త అల్పపీడనం కారణంగా ఏర్పడే పరిస్థితులు కలిసి, మరిన్ని రోజుల పాటు వర్షాలు కురుస్తాయని విశాఖపట్నం వాతావరణ హెచ్చరికల కేంద్రం తెలియజేసింది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడినా, ఉపరితల ఆవర్తనం ప్రభావం కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. గడిచిన 24 గంటల్లో పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. హైదరాబాదులో నిత్యమూ ఏదో ఒక సమయంలో భారీ వర్షం కాసేపు పలకరిస్తూనే ఉంది. ఇక రాగల 48 గంటల్లో ఉమ్మడి అదిలాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి జిల్లా నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లా ఒకటి రెండుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలకు అవకాశం ఉందని హైదరాబాదు వాతావరణశాఖ హెచ్చరించింది.

## ప్రకాశం బ్యారేజి దిగువన రెండు బ్యారేజిలు..



**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 18 :** ఏపీలో గత ఏడాది భారీ మెజారిటీ స్థానాల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో విద్య నీటి పై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇప్పటికే విద్యారంగం లో కీలక మార్పులు సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈ తరుణంలోనే తాజాగా నీటి ప్రాజెక్ట్స్ పై దృష్టి సారించారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమకు నీరందించాలని రాయలసీమ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టిన సీఎం జగన్ తాజాగా కృష్ణా డెల్టాకు తాగునీరు అందించడానికి ప్రకాశం బ్యారేజి దిగువన మరో రెండు బ్యారేజీ ల నిర్మాణానికి ఆదేశాలు ఇచ్చారు. ప్రకాశం బ్యారేజి దిగువన మరో రెండు బ్యారేజ్ లను నిర్మించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. కృష్ణా జిల్లా పెనమలూరు మండలం చోడవరం గుంటూరు జిల్లా మంగళగిరి మండలం రామచంద్రపురం మధ్య ప్రకాశం బ్యారేజ్ కి పన్నెండు కిలోమీటర్ల దిగువన బ్యారేజీ నిర్మించనున్నారు.అలాగే ఎం కృష్ణా జిల్లా మోపిదేవి మండలం బండి కొల్లంక గుంటూరు జిల్లా రేపల్లె మండలం రావి అనంతవరం మధ్య ప్రకాశం బ్యారేజీకి 62 కిలోమీటర్ల దిగువన మరొక బ్యారేజ్ ని నిర్మించదలిచారు . ఈ రెండు బ్యారేజీ ల కోసం కోసం ఇన్వెస్టిగేషన్ పనులకు సర్వే నిర్వహించడానికి భూసేకరణ చేయడానికి 204. 37 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. శ్రీశైలం జలాశయం గరిష్ట నీటి మట్టానికి చేరడం భారీ వర్షాలకి వరదల సమయంలో కృష్ణానదీ జలాలను వృధాగా సముద్రంలోకి వదిలివేయటం దృష్టిలో పెట్టుకొని కృష్ణా నది పరివాహక ప్రాంతాల లో ఉన్న ఆయకట్టుకు పూర్తి సామర్థ్యంలో నీటిని అందించడమే లక్ష్యంగా సీఎం జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. జలవనరుల శాఖ ప్రత్యేక కార్యదర్శి ఆదిత్యనాథ్ తొలిదశ పరిపాలన ఉత్తర్వులను ఇచ్చారు. ఏపీకి వచ్చే ప్రతి నీటి చుక్కని ఒడిసి పట్టుకోవడమే తమ లక్ష్యం అని తెలిపారు. ఈ ఏడాది కృష్ణా నదికి వరదలు పోటెత్తాయి. శ్రీశైలం జలాశయానికి అదనంగా 338823 క్యూసెక్కుల నీరు చేరుతుంది. జూరాల సుంకేసుల హంద్రీల నుండి 228991 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం ప్రాజెక్టుకు చేరుతుంది. శ్రీశైలంజలాశయం గరిష్ట నిల్వ దాటి కృష్ణా కృష్ణా నదిలోకి నీరు చేరడంతో శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. నాగార్జున సాగర్ లో 589.7 అడుగుల్లో 311 .15 టీఎంసీల నీటిని స్థిరంగా నిల్వ చేస్తూ 18 గేట్లు ఎత్తి మిగతా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ నుండి వదులుతున్న నీటిలో కొంత పులిచింతల ప్రాజెక్టు లకు చేరుతుండగా మిగతా నీరు ప్రకాశం బ్యారేజ్ కి వచ్చి చేరుతోంది. ప్రకాశం బ్యారేజ్ లో సైతం నీటి నిల్వ సామర్థ్యం మించి నీరు వచ్చి చేరుతుండటంతో ప్రకాశం బ్యారేజ్ లోని గేట్లను ఎత్తివేసి 379389 క్యూసెక్కుల నీటిని వృధాగా సముద్రంలోకి వదులుతున్నారు. ఈ నీటిని కూడా వృధాగా పోనివ్వకుండా కృష్ణా డెల్టా రైతాంగానికి సాగునీటిని అందించాలని కృష్ణా నది పై మరో రెండు బ్యారేజీలు నిర్మించాలని నిర్ణయించారు.

## రైల్వే శాఖ యూజర్ చార్జీల పెంపు



రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఆధునీకరిస్తున్న, రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లలో ట్రైన్ టికెట్‌తో పాటు యూజర్ చార్జీలు కూడా వసూలు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ సంధర్భంగా రైల్వే బోర్డు చైర్మన్ వీకే యాదవ్ మాట్లాడుతూ.. ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఆదాయార్జనలో భాగంగా వీటిని వసూలు చేయబోతున్నట్లు తెలిపారు. కానీ ఈ ఛార్జీలు ఎక్కువగా ఉండవని పేర్కొన్నారు. రైల్వేలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని అనుమతించిన నేపథ్యంలో టికెట్ ధరలు పెరిగనున్నట్టు వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే అయితే ఈ ఛార్జీలతో కలుపుకుని ట్రైన్ టికెట్ ధర మరింత పెరిగనుందని వీకే యాదవ్ తెలిపారు. అంతేకాకుండా ఒకసారి స్టేషన్ ఆధునీకరణ పూర్తయ్యాక యూజర్ ఛార్జీ సొమ్మును రాయితీలకు మళ్లిస్తామని అన్నారు. దేశంలో ఉన్న ఏడు వేల రైల్వే స్టేషన్లలో 10-15 శాతం స్టేషన్లలో ఈ చార్జీలను వసూలు చేస్తామని వీకే యాదవ్ వెల్లడించారు.

## రైతు సమస్యల పరిష్కారానికి చర్యలు

### వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు



**విజయవాడ, వార్తావళి, సెప్టెంబర్ 18 :** అంబాజీపేట కొబ్బరి పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వెబినార్ లో పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు.. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ 2020-2021 ఈ ఏడాదిని డాఎవై.యస్.ఆర్.ఉద్యాన విశ్వవిద్యాల యములో కొబ్బరి నామ సంవత్సరంగా ప్రకటన చేయడం కొబ్బరి రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను మరింతగా పెంచిందన్నారు. కొబ్బరి రైతులకు ఆదాయం పెంచి ఇతర రాష్ట్రాలతో పోటి పడే విధంగా అంబాజీపేట కొబ్బరి పరిశోధన కేంద్రం మరింత నాణ్యమైన పరిశోధనలు జరపాలని మంత్రి కన్నబాబు సూచించారు. రైతులకు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సూచనలు అందించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల వద్ద ఉన్న వ్యవసాయ సహాయకుల ద్వారా కొబ్బరి రైతుల సమస్యలను తెలుసుకుని అంబాజీపేట కొబ్బరి పరిశోధన కేంద్రం తగ్గిన పరిష్కాలను చూపాలన్నారు. అంబాజీపేట కొబ్బరి పరిశోధన కేంద్రం 1953 నుంచి కొబ్బరి ఉత్పత్తిపై పరిశోధనలు చేయడంపై మంత్రి కన్నబాబు హర్షం వ్యక్తం చేశారు. కొబ్బరి రైతులకు మరింత మేలు చేసేలా శాస్త్రవేత్తలు పరిశోధన చేయాలన్నారు. కొబ్బరి ఉత్పత్తితో దేశములో నాల్గవ స్థానములోను, ఉత్పాదకతలో మొదటి స్థానములోను ఉన్నదన్నారు. 1955లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వ్యవసాయశాఖ పరిధిలో కొబ్బరిపై పరిశోధన చేపట్టడానికి, మొట్టమొదటి కొబ్బరి పరిశోధన కేంద్రాని అంబాజీపేటలో 60 ఎకరాల విస్తీర్ణములో ఏర్పాటు చేసిందన్నారు. అనంతరం 1966లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం యాజమాన్యం పరిధికి బదిలీ అయినదన్నారు. ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా కొబ్బరిలో మేలైన రకాల ఉత్పత్తి మరియు యాజమాన్యం ద్వారా దిగుబడి, నాణ్యత పెంచుట మరియు కొబ్బరి రకాలకు సరియైన యాజమాన్య పద్ధతులను రూపొందించటం జరుగుతుందన్నారు. అదే విధంగా తెగుళ్లను అరికట్టుట రైతులకు ఆధునిక ఉద్యాన పరిజ్ఞానమును అందించుటం జరుగుతుందన్నారు. కొబ్బరి రకాలపై చేసిన పరిశోధనల ఫలితముగా గంగా బొండాం రకాన్ని జాతీయ స్థాయిలో 2007 లో 'గౌతమి గంగ' గా విడుదల చేయబడిందన్నారు. కొబ్బరి రైతులు కొబ్బరి తోటలందు అంతర పంటలు పండించుట ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చని పరిశోధనల ద్వారా తేలినది. కొబ్బరిలో పురుగుల నివారణకు కొబ్బరి వేరు ద్వారా కీటక నాశక మందులను పెట్టు కొత్త పద్ధతి, రాష్ట్రములో తొలుతగా ఈ పరిశోధనా స్థానంలో కనుగొనబడింది. ఈ పద్ధతి రైతులో బాగా ప్రాచుర్యం పొందింది.

## పాఠకులకు విజ్ఞప్తి

www.vaartavali.com వెబ్‌సైట్‌లో **వార్తావళి** దినపత్రిక ఇంటర్నెట్ పేపర్ వస్తుందని చెప్పడానికి వార్తావళి దినపత్రిక యాజమాన్యం తెలియపరుస్తున్నది. ఈ అవకాశాన్ని పాఠకులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరుతున్నాము.

## విశాఖకు సిసలైన ప్రతినిధి ఆయనే?



ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు ఉన్నా కూడా విశాఖ సమస్యల మీద ఎక్కువగా ప్రస్తావిస్తున్నది మాత్రం రాజ్యసభ సభ్యుడు వి విజయసాయిరెడ్డి అనే చెప్పుకోవాలి. ఆయన పెద్దల సభలో వైసీపీ నాయకుడిగా తనకు ఉన్న అవకాశాలను పూర్తిగా వాడుకుంటూ విశాఖ సమస్యలను కేంద్రం దృష్టికి బాగానే తీసుకువస్తున్నారు. ఆయన ప్రశ్నల రూపంలోనూ, రాతపూర్వకమైన వాటి ద్వారానూ, సభలో మాట్లాడడడం ద్వారానూ అనేక రూపాలుగా ఉన్న అవకాశాలను ఉపయోగించుకుంటూ విశాఖ గురించి ఎక్కువగానే అడుతున్నారు. ఫలితంగా కేంద్రం ఈ ప్రాంతం గురించి బదులు చెప్పాల్సివస్తోంది. విశాఖ ఏజెన్సీ అరకు ట్రైన్ కి విస్టాడం కోచ్ లను పెంచాలని, టూరిస్టుల డిమాండ్ ని తీర్చాలని ఈ మధ్యనే విజయసాయిరెడ్డి రైల్వే మంత్రిని కోరి మరీ ఓకే చేయించారు. ఇపుడు విశాఖ నుంచి తిరుమలకు, అలాగే విశాఖ హైదరాబాద్ లకు మధ్య ప్రత్యేక రైళ్ళు నడపాలని కూడా ఆయన చేసిన విన్నపానికి సానుకూల స్పందన లభిస్తోంది. విశాఖను ఐటీ పరంగా, పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చేయాలని ఆయన కేంద్రాన్ని కోరుతున్నారు. విశాఖ వంటి నగరాలకు కేంద్రం నిధులు ఇచ్చి ఆదుకోవాలని కూడా కోరుతున్నారు. మొత్తానికి చూసుకుంటే ఆయన రాజ్యసభ సభ్యుడిగా విశాఖ సమస్యలను బాగానే ప్రస్తావిస్తూ సిసలైన ప్రతినిధి అనిపించుకుంటున్నారు. ఇదే తీరులో ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు కూడా మాట్లాడితే ఉత్తరాంధ్రా సమస్యలు చాలా వరకూ సాకారం అవుతాయి అంటున్నారు మేధావులు.

## ఏపీ మంత్రి జయరాం కుమారుడికి బెంజి కారు



ఆంధ్రప్రదేశ్ మంత్రి గుమ్మనూరు జయరాంపై మాజీమంత్రి, టీడీపీ సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈఎస్ఐ స్కాంలో ఏ-14 నిందితుడు మంత్రి కుమారుడికి కాస్ట్లీ కారు కొనిచ్చారని ఆరోపణలు చేశారు. శుక్రవారం విశాఖ పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మంత్రి కుమారుడు ఈశ్వర్‌కు.. తెలకపల్లి కార్తీక్ కారు అందజేసిన ఫోటోలను మీడియాకు చూపించారు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతిపరులపై ఫిర్యాదు చేసేందుకు ప్రవేశపెట్టిన 11440కు లైవ్‌లో కాల్ చేసి మంత్రి కుమారుడు ఈశ్వర్‌పై ఫిర్యాదు చేశారు.

**జయరాంకు బినామీ.. అందుకోసమే...**

ఈఎస్ఐ కుంభకోణంలో అరెస్టయిన ఏ-14 నిందితుడు కార్తీక్ అని అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈశ్వర్ బర్త్ డే రోజున బెంచ్ కారు ఇచ్చారని, దానికి సంబంధించిన ఫోటోలను చూపారు. కారును ఎందుకు గిఫ్ట్‌గా ఇచ్చారో మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ-14 కార్తీక్.. మంత్రి జయరాంకు బినామీ అని ఆరోపించారు. అందుకోసమే పుట్టినరోజు సాకు చూపి.. మంత్రికి లంచం ఇచ్చారని ఆరోపించారు. వాస్తవానికి కార్మిక శాఖలో అవినీతికి పాల్పడింది మాజీ మంత్రి అచ్చెన్నాయుడు కాదని.. మంత్రి జయరాం అని ఆరోపించారు.

**మెడికల్ ఏజెన్సీ నడుపుతూ..**

కార్తీక్ విజయవాడ విజయవాడ భవానీపురంలో తిరుమల మెడికల్ ఏజెన్సీ నడుపుతున్నారని తెలిపారు. ఈఎస్ఐ స్కాంలో అరెస్టయి.. బెయిల్‌పై విడుదలయ్యారని అయ్యన్నపాత్రుడు గుర్తు చేశారు. మంత్రి కుమారుడికి ఇచ్చిన కారు, ఇద్దరి ఫోటోలను మీడియాకు చూపించారు.

విలేకరులు కావలెను
'వార్తావళి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు పశ్చిమగోదావరి, అనంతపురం, విశాఖ పశ్చిమం, తూర్పు, పాడేరు, అరకు ప్రాంతాల్లో నియోజకవర్గాల వారీగా జిల్లా ఇన్‌చార్జ్‌లుగా కమీషన్ పద్ధతిలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను. ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
7032034001, 8500159006

త్వరలో 'వార్తావళి' తెలుగు దినపత్రిక యూ ట్యూబ్ చానల్ ప్రారంభమవుతుంది. ఎపిలో వివిధ జిల్లాల్లో, నియోజకవర్గాల వారీగా విలేకరులు కావెలెను.
యూ ట్యూబ్ చానల్‌లో పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను.
bulusu333@gmail.com
మెయిల్‌కి తమ బయోడాటా పంపించగలరు. 8500159006 నెంబరుకు సంప్రదించగలరు
YouTube

# జాతీయం-అంతర్జాతీయం

## రష్యా టీకాతో సైడ్ ఎఫెక్ట్స్..?

### సాధారణమే అంటున్న నిపుణులు



**దిల్లీ:** కరోనా వైరస్ కట్టడికి రష్యా తయారు చేసిన స్పుత్నిక్-వి టీకా ప్రయోగాల్లో పాల్గొన్న ప్రతి ఏడుగురు వాలెంటీర్లలో ఒకరికి సైడ్ ఎఫెక్ట్స్ వస్తున్నట్టు తెలిసింది. ఈ టీకా ప్రయో గించిన వారిలో 14 శాతం మందిలో ఈ లక్షణాలు కనిపించినట్టు ఆ దేశ ఆరోగ్యశాఖ మంత్రి మిఖాయిల్ మురాష్కో తెలిపారు. అయితే, ఆ లక్షణాలు మర్నాటి కల్లా సర్దుకు న్నాయని ఆయన వివరించారు. స్పుత్నిక్-వి టీకా తీసుకున్న అనంతరం సగటున ఏడు గురిలో ఒకరికి బలహీనత, ఒంటినొప్పులు వంటి లక్షణాలు కనిపించాయని ఆయన వెల్లడించారు. స్పుత్నిక్-వి వ్యాక్సిన్ ప్రయోగానికి సంబంధించిన ప్రాథమిక ఫలితాలు ఇటీవల లాన్సెట్ మెడికల్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. దీని ప్రకారం వ్యాక్సిన్ ఇచ్చిన భాగంలో నొప్పి (58% మందికి), విపరీతమైన జ్వరం (50% మందికి), తలనొప్పి (42% మందికి), బలహీనత (28% మందికి), నీరసం (24% మందికి), కండరాలు, కీళ్లనొప్పులు (24% మందికి) వంటి లక్షణాలు కనిపించాయి. తొలి 42 రోజుల్లో కనిపించిన ఈ ప్రభావాలు చిన్నపాటివేనని లాన్సెట్ తెలిపింది. ప్రత్యేకించి వైరస్‌లతో వచ్చే వ్యాధులకు సంబంధించిన ఏ ఇతర వ్యాక్సిన్‌లోనైనా ఇలాంటి లక్షణాలు కనిపిస్తాయని సంస్థ తెలిపింది. కాగా, స్పుత్నిక్-వి వ్యాక్సిన్‌ను ప్రజలు వినియోగించేందుకు రష్యా ఆరోగ్యశాఖ ఇప్పటికే అనుమతులు ఇచ్చింది. వీలైనంత త్వరగా వ్యాక్సిన్‌ను ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురావాలని రష్యా భావిస్తోంది. అయితే, రష్యా ఇప్పటికి రెండు దశల క్లినికల్ ట్రయల్స్‌ను మాత్రమే విజయవంతంగా పూర్తి చేసుకుంది. మూడో దశ ప్రయోగాలను భారత్, తదితర దేశాల్లో కూడా చేపట్టాలని భావిస్తోంది. సౌదీ అరేబియా, బ్రెజిల్, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్ లాంటి దేశాలు ఈ టీకా మూడో దశ ప్రయోగాలకు ఇప్పటికే అనుమతించాయి. తొలి రెండు దశల ప్రయోగాలు విజయవంతం కావటంతో భారత నిబంధనలకు అనుగుణంగా దేశంలో మూడోదశ ప్రయోగాలు చేపట్టనున్నట్టు రెడ్డీస్ ఎండీ జీవీ ప్రసాద్ వెల్లడించారు. భారత ప్రభుత్వ అనుమతులు లభించిన అనంతరం 100 మిలియన్ డోసులు డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్‌కు అందించనున్నట్టు రష్యన్ డైరక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

## ఎయిమ్స్ నుంచి అమిత్ షా డిశ్చార్జ్



**దిల్లీ:** ఆరోగ్య పరీక్షల కోసం గత శనివారం ఎయిమ్స్‌లో చేరిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా గురువారం సాయంత్రం డిశ్చార్జ్ అయ్యారు. ఇదే రోజు తన నియోజకవర్గమైన గాంధీనగర్‌లో జరిగిన ఓ కార్యక్రమాన్ని ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. 55 ఏళ్ల అమిత్ షాకు ఆగస్టు 2న కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో దిల్లీలోని మేదాంతా ఆస్పత్రిలో చికిత్స పొంది కోలుకున్నారు. అనంతరం శ్వాస సంబంధ సమస్యలు తలెత్తడంతో అదే నెల 18న ఎయిమ్స్‌లో చేరి 30న డిశ్చార్జయ్యారు. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో పూర్తిస్థాయి ఆరోగ్య పరీక్షల కోసం ఈనెల 12న మరోసారి ఎయిమ్స్‌లో చేరారు. ఐదు రోజుల అనంతరం గురువారం ఇంటికెళ్లారు.

## ఆ టీవీ కార్యక్రమాలు ప్రసారమవకూడదు

### ప్రెస్ కౌన్సిల్‌కు సుప్రీం చురకలు



**దిల్లీ:** ప్రజలపై డిజిటల్ మీడియా ప్రభావం అమితంగా ఉందని కేంద్రం సుప్రీం కోర్టుకు తెలిపింది. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని నియంత్రణ ప్రమాణాల నిర్దేశంలో డిజిటల్ మీడియాకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. డిజిటల్ మాధ్యమాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవస రాన్ని ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చింది.

**డిజిటల్ మాధ్యమాలకు ప్రమాణాలు**

సుదర్శన్ టీవీ అనే ఓ ప్రైవేటు టీవీ ఛానల్‌కు సంబంధించిన కేసు సందర్భంగా.. డిజిటల్ మాధ్యమాలకు ప్రమాణాలను నిర్ణయించే అంశం సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో కేంద్రం సుప్రీం కోర్టుకు ఓ అఫిడవిట్‌ను సమర్పించింది. "ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలను గురించి మార్గదర్శకాలు, తీర్పులు స్పష్టంగానే ఉన్నాయి. కాగా ప్రజలపై డిజిటల్ మీడియా ప్రభావం తీవ్రంగా పడుతోంది. వార్తల ప్రచారంలో దానికి గల వేగం, శక్తి సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకుని న్యాయస్థానం మొదట డిజిటల్ మీడియాపై దృష్టి సారించాల్సిందిగా కోరుతున్నాము" అని దానిలో పేర్కొంది. అంతేకాకుండా డిజిటల్ మాధ్యమాల విషయమై అమికస్ క్యూరీని నియమించాల్సిందిగా సుప్రీంను కోరింది. సుదర్శన్ టీవీలో ప్రసారమయ్యే ఓ కార్యక్రమం, ఓ వర్గానికి చెందిన వారిని కించపర్చేదిగా ఉందని, ఆ షోను నిలిపి వేయాల్సిందిగా ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు దాఖలైన పిటిషన్ విచారణలో.. ప్రత్యేకించి ఓ వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని వారిపై ముద్ర వేయరాదని కోర్టు వెల్లడించింది.టీఆర్పీ కోసం, సంచలనం సృష్టించటం కోసం టీవీ ఛానెళ్లు పోటీ పడటంపై న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మృతి కేసును కవర్ చేయటంలో అవధులు లేని మీడియా తీరుపై కోర్టు విచారం వ్యక్తం చేసింది. పత్రికా స్వేచ్ఛ సంపూర్ణమైనది కాదని.. న్యాయస్థానం అభిప్రాయపడింది.

## ఈఎస్ఐ చందాదారులకు నిరుద్యోగ భృతి చెల్లింపు

### కేంద్ర కార్మిక శాఖ ప్రకటన

**దిల్లీ:** కరోనా కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన ఈఎస్ఐ చందాదారులకు నిరుద్యోగ భృతి లభిస్తుంది. వారికి జీతంలో 50 శాతం సొమ్మును భృతిగా చెల్లిస్తారు. అటల్ బీమిత్ కల్యాణ్ యోజన కింద ఈ సహాయం లభిస్తుందని గురువారం కేంద్ర కార్మిక శాఖ ప్రకటించింది. ఉద్యోగాలు కోల్పో యిన కార్మికులు సమీపంలోని ఈఎస్ఐ కార్యా లయంలో సంప్రదించవచ్చు. స్వయంగాగానీ, ఆన్‌లైన్‌ద్వారాగానీ, పోస్టులోగానీ ఇందుకు సంబంధించిన దరఖాస్తు పంపించవచ్చు. దరఖాస్తుతో ఆధార్ కాపీ, బ్యాంకు వివరాలు, అఫిడవిట్‌ను సమర్పించాల్సి ఉంది. జులై ఒకటో తేదీ నుంచి అమల్లోకి వచ్చిన ఈ పథకం వచ్చే ఏడాది జూన్ 30 వరకు కొనసాగుతుంది. కేంద్ర కార్మిక మంత్రి సంతోష్ కుమార్ గాంగ్వార్ అధ్యక్షతన జరిగిన కార్మిక రాజ్య బీమా సంస్థ (ఈఎస్ఐసీ) సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. గతంలో వేతనంలో 25 శాతం నిరుద్యోగ భృతి కింద లభించగా, దాన్ని ప్రస్తుతం 50 శాతానికి పెంచడం గమనార్హం. నిబంధనలను కూడా సరళీకరించారు. ఇంతకుముందు సంస్థ యజమాని ద్వారా మాత్రమే దరఖాస్తులు పంపించాల్సి ఉండగా, ఇప్పుడు స్వయంగా కార్మికులే సమర్పించుకునే వీలు కలిగించారు. ఈ సొమ్ము నేరుగా కార్మికుల బ్యాంకు ఖాతాలోనే పడుతుంది.

## రికవరీల్లో రికార్డ్: ఒక్కరోజే 87వేల మంది డిశ్చార్జ్!

### 24గంటల్లో 96వేల కేసులు, 1174 మరణాలు!



**దిల్లీ:** దేశంలో కరోనా వైరస్ మహమ్మారి ఉద్ధృతి కొనసాగుతూనే ఉంది. నిత్యం 95వేలకు పైగా పాజిటివ్ కేసులు నమోదవుతున్నాయి. తాజాగా గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 10,06,615 కొవిడ్ నిర్ధారణ పరీక్షలు చేయగా వీటిలో 96,424 పాజిటివ్ కేసులు బయటపడ్డాయి. దీంతో శుక్రవారం నాటికి దేశంలో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 52,14,677కు చేరినట్లు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. దేశంలో కరోనా కేసుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ కోలుకుంటున్న వారిసంఖ్య కూడా ఎక్కువగా ఉండటం ఊరటకలిగించే విషయం. దేశంలో వైరస్ సోకినవారిలో ఇప్పటికే 41లక్షల మంది కోలుకున్నారు. నిన్న ఒక్కరోజే రికార్డుస్థాయిలో 87వేల మంది బాధితులు డిశ్చార్జ్ అయినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఒక్కరోజు వ్యవధిలో ఇంతమంది కోలుకోవడం ఇదే తొలిసారి. ప్రస్తుతం దేశంలో మరో 10లక్షల క్రియాశీల కేసులు ఉన్నట్లు ఆరోగ్యశాఖ తెలిపింది. ఇక దేశవ్యాప్తంగా కరోనా సోకి మరణిస్తున్న వారిసంఖ్య పెరుగుతూనే ఉంది. నిన్న మరో 1174 మంది రోగులు చనిపోయారు. దీంతో కరోనా సోకి మృతిచెందిన వారిసంఖ్య 84,372కి చేరింది. ప్రస్తుతం దేశంలో కరోనా బాధితుల రికవరీ రేటు 78.86శాతానికి చేరగా.. మరణాల రేటు మాత్రం 1.62శాతంగా ఉన్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఇక దేశంలో ప్రస్తుతం ఉన్న క్రియాశీల కేసుల్లో దాదాపు 60శాతానికి పైగా కేవలం ఐదు రాష్ట్రాల్లోనే ఉన్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. మరో 13రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో 5వేల కన్నా తక్కువ యాక్టివ్ కేసులు ఉన్నట్లు పేర్కొంది.

## బంతి చైనా కోర్టులోనే ఉంది!

### బలగాల ఉపసంహరణలో చైనా కుట్రల్ని తిప్పికొట్టిన భారత్



**దిల్లీ:** లద్దాఖ్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను చల్లార్చే దిశగా చైనా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. బలగాల ఉపసంహరణకు ఏమాత్రం సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. పైగా మాస్కోలో ఇటీవల ఇరు దేశాల విదేశాంగ మంత్రుల భేటీలో కుదిరిన ఒప్పందాలను అమలు చేయడంలో చోటుచేసుకుంటున్న జాప్యాన్ని భారత్‌పైకి నెట్టే ప్రయత్నం చేస్తోంది. చైనా కుయుక్తులను భారత్ దీటుగా తిప్పికొట్టింది. ఉద్రిక్తతల తగ్గింపు విషయంలో చైనా నిజాయతీగా వ్యవహరించాలని హితవు పలికింది. ఏకపక్షంగా సరిహద్దుల్ని మార్చే ప్రయత్నం చేయొద్దని తేల్చి చెప్పింది. వెంటనే యథాతథ స్థితిని పునరుద్ధరించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చింది. ఈ మేరకు విదేశాంగశాఖ గురువారం సాయంత్రం ప్రకటన విడుదల చేసింది. ఉద్రిక్తతల తగ్గింపు దిశగా ఇరు పక్షాలు కలిసి కృషి చేయాలని విదేశాంగ శాఖ ప్రతినిధి అనురాగ్ శ్రీవాస్తవ నొక్కి చెప్పారు. ఇటీవల మాస్కోలో కుదిరిన ఒప్పందాల్ని ఈ సందర్భంగా మరోసారి గుర్తుచేశారు. బలగాల ఉపసంహరణ ఏకకాలంలో జరగాలని స్పష్టం చేశారు. ఉద్రిక్తతల తగ్గించే దిశగా తొలుత భారతే చర్యలు తీసుకోవాలంటూ బుధవారం చైనా చేసిన వ్యాఖ్యలకు బదులిస్తూ భారత్ ఈ ప్రకటన విడుదల చేసింది. పరోక్షంగా భారత కోర్టులోకి నెట్టాలనుకున్న బంతిని తిరిగి చైనా కోర్టులోకే పంపింది. ఇరు పక్షాలు కలిసి వస్తేనే సరిహద్దుల్లో శాంతి స్థాపన సాధ్యమవుతుందని స్పష్టం చేసింది. చైనాతో భారత్ ఎటువంటి ఘర్షణలు కోరుకోవడం లేదని పార్లమెంటులో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇటీవల చేసిన వ్యాఖ్యల్ని ఈ సందర్భంగా శ్రీవాస్తవ గుర్తుచేశారు.

## 66లక్షల ఉద్యోగాలు పోయాయి!



**దిల్లీ:** కరోనావైరస్ కారణంగా దేశంలో చాలామంది ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. మే నుంచి ఆగస్టు మధ్యలో 66లక్షల వైట్ కాలర్ ఉద్యోగాలు ఊడిపోయాయని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) వెల్లడించడమే అందుకు తార్కాణం. ఆ ఉద్యోగాలు కోల్పోయిన వారిలో ఇంజనీర్లు, ఫిజీషియన్లు, ఉపాధ్యాయులు ఉన్నారు. 2016 నుంచి ఇదే అత్యల్పమని, అలాగే గత నాలుగేళ్ల కాలంలో పొందిన లాభాలు తుడిచిపెట్టుకుపోయాయని తెలిపింది. అంతేకాకుండా పరిశ్రమలకు చెందిన 50లక్షల మంది కార్మికులు పని కోల్పోయారని వెల్లడించింది. ప్రతినాలుగు నెలలకొకసారి విడుదలయ్యే కన్జ్యూమర్ పిరమిడ్ హౌస్‌హోల్డ్ సర్వే ఆధారంగా సీఎంఐఈ ఈ విశ్లేషణ చేసింది. కాగా, వైట్‌కాలర్ నిపుణులు, ఇతర ఉద్యోగులే ఎక్కువగా ఉపాధిని కోల్పోయారని పేర్కొంది. దీనిలో ఇంక అర్హత కలిగిన స్వయం ఉపాధి నైపుణ్యం ఉన్న వ్యాపావేత్తలను కలపలేదు. '2019, మే నుంచి ఆగస్టు మధ్యలో గరిష్టంగా 18.8 మిలియన్ల మంది ఉపాధి పొందగా, 2020 మే నుంచి ఆగస్టు మధ్యలో అది 12.2 మిలియన్లకు పడిపోయింది. 2016 నుంచి ఇదే అత్యల్పం. అలాగే గత నాలుగు సంవత్సరాల్లో వారి ఉద్యోగాల్లో పొందిన లాభాలు కూడా తుడిచిపెట్టుకుపోయాయి. అదే సంవత్సరాల్లో వివిధ పరిశ్రమల్లో ఐదు మిలియన్ల ఉద్యోగాలు పోయాయి. అది 26శాతంగా ఉంది. ముఖ్యంగా చిన్నతరహా పరిశ్రమల్లోనే ఈ పరిస్థితి నెలకొంది. అంటే మధ్య, చిన్న, సూక్ష్మ స్థాయి పరిశ్రమలు ఎదుర్కొంటోన్న ఒత్తిడిని ఇది వెల్లడిస్తోంది' అని వివరించింది. ఇదిలా ఉండగా..లాక్‌డౌన్ వైట్ కాలర్ క్లరికల్ ఉద్యోగుల మీద ఎలాంటి ప్రభావం చూపలేదని తన విశ్లేషణలో పేర్కొంది. ఆ ఉద్యోగుల్లో డెస్క్ వర్క్, ఆఫీస్ క్లర్క్స్, బీపీఓ/కేపీఓ వర్కర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఉన్నారని.. వారు ఇంటి నుంచి పనిచేసి ఉండొచ్చని తెలిపింది.

## జో బైడెన్ వైపే అమెరికన్ ఇండియన్ల మొగ్గు: సర్వే



**వాషింగ్టన్:** భారతీయ ఓటర్లు తనవైపే ఉన్నారని భావిస్తున్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతం ఆత్మరక్షణలో పడ్డారు. భారతీయ అమెరికన్ల ఓట్లు తమవేనంటూ రిపబ్లికన్లు ధీమాగా ఉండటం ఇకపై చెల్లదని ఇటీవలి ఓ సర్వేలో వెల్లడైంది. ఇండియా స్పోరా, ఆసియా అమెరికన్స్ అండ్ పసిఫిక్ ఐలాండర్స్ వెల్లడించిన గణాంకాల ప్రకారం.. మెజారిటీ భారతీయ అమెరికన్లు జో బైడెన్‌కే తమ ఓటు అని చెబుతున్నట్టుగా తెలుస్తోంది.

**భారతీయుల మద్దతు.. ఎవరికెంతంటే**


ఈ సర్వే ప్రకారం 66 శాతం మంది భారతీయ అమెరికన్లు బిడెన్‌కు మద్దతిస్తుండగా.. కేవలం 28శాతం మాత్రమే తాము ట్రంప్ పక్షమని చెప్పారు. ఎన్నికల సమయానికి ఈ సంఖ్య 30 శాతానికి మించదని పరిశీలకులు అంటున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన ట్రంప్ తన దుందుడుకు చర్యలతో సెల్ఫ్ గోల్ చేసుకుంటున్నారని వారు అంటున్నారు. హెచ్-1బీ వీసా జారీపై నిషేధాజ్ఞలు తదితర నిర్ణయాల ప్రభావం భారతీయ ఓటర్లపై పడింది. జార్జ్ ఫ్లాయిడ్ ఉదంతం, కరోనా వైరస్ కట్టడి తదితర విషయాల్లో ఆయన ప్రతిష్ట మసకబారింది. ఇక 2009 నుంచి 2017 వరకు ఉపాధ్యక్షుడిగా ఉన్న జో బైడెన్ (77) భారతీయులతో చక్కటి సంబంధ బాంధవ్యాలు కొనసాగించారు. అదేవిధంగా కమలా హ్యారిస్‌ను వ్యూహాత్మకంగా తొలి ఉపాధ్యక్ష అభ్యర్థిగా ఎంపిక చేసుకుని చరిత్ర సృష్టించారు. ఒకరకంగా ట్రంప్‌పై వ్యతిరేకతే బైడెన్‌కు కలిసివచ్చే మరో అంశమని చెప్పవచ్చు.

## మోదీ గొప్ప నేత: ట్రంప్



**వాషింగ్టన్:** ప్రధాని నరేంద్ర మోదీని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి 'గొప్ప నేత'గా అభివర్ణించారు. విశ్వసించదగిన నాయకుడంటూ ప్రశంసలు గుప్పించారు. గురువారం మోదీ 70వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ట్రంప్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత ప్రధాని నరేంద్ర మోదీ 70వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. గొప్ప నేత, విశ్వాసం గల నాయకుడైన ఆయన మరెన్నో పుట్టినరోజులు జరపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను" అని ట్వీట్ చేశారు. ఫిబ్రవరిలో అహ్మదాబాద్‌లో జరిగిన 'నమస్తే ట్రంప్' కార్యక్రమంలో మోదీతో కలిసి అభివాదం చేస్తున్న చిత్రాన్ని ట్వీట్‌కు జత చేయడం విశేషం.

## కౌర్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం




**దిల్లీ:** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వ్యవసాయ రంగ బిల్లుల్ని వ్యతిరేకిస్తూ కేంద్ర మంత్రి పదవికి అకాలీదళ్ నేత హర్‌సిమ్రత్ కౌర్ బాదల్ చేసిన రాజీనామాను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోదించారు. ప్రధాని సూచన మేరకు ఆమె రాజీనామాకు ఆమోదం తెలిపినట్లు రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది. ఇప్పటి వరకు ఆమె నిర్వహించిన ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ బాధ్యతలను ప్రధాని సిఫార్సుల మేరకు మరో మంత్రి నరేంద్రసింగ్ తోమర్‌కు అప్పగించారు. ఇప్పటికే తోమర్ వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయ బిల్లులకు నిరసనగా రాజీనామా చేస్తున్నట్లు కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ మంత్రి హర్‌సిమ్రత్ కౌర్ బాదల్ గురువారం ప్రకటించిన విషయం తెలిసిందే. రైతు బిడ్డగా, అన్నదాత సోదరిగా వారికి అండగా నిలుస్తూ పదవి నుంచి తప్పుకొంటున్నందుకు గర్వంగా ఉందని ట్విటర్‌లో పేర్కొన్నారు. ఈమేరకు ప్రధానికి నాలుగు పేజీల రాజీనామా లేఖను పంపించారు. అన్నదాతలకు మరిన్ని ప్రయోజనాలు కల్పించడమే తమ లక్ష్యంగా పేర్కొంటూ రైతు ఉత్పత్తుల వ్యాపార, వాణిజ్య (ప్రోత్సాహక, సులభతర) బిల్లు, రైతుల (సాధికారత, రక్షణ) ధరల హామీ, సేవల ఒప్పంద బిల్లు, నిత్యావసర సరకుల(సవరణ) బిల్లులను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈ బిల్లులపై గురువారం రాజకీయ రగడ చెలరేగింది. విపక్షాల నుంచే కాక, ఎన్డీయే మిత్రపక్షమైన శిరోమణి అకాలీదళ్ నుంచి కూడా వ్యతిరేకత వ్యక్తమైంది. అయినప్పటికీ మోదీ సర్కారు వెనక్కి తగ్గలేదు. లోక్‌సభలో వాటిని గురువారం మూజువాణీ ఓటుతో ఆమోదింపజేసుకుంది.

## ఆ రాష్ట్రంలో 20వేల మంది పోలీసులకు కరోనా!



**ముంబయి:** కరోనా వైరస్ విజృంభణ ధాటికి మహారాష్ట్ర వణికిపోతోంది. ముఖ్యంగా కరోనా వైరస్ పోరులో ముందున్న పోలీసుల సంఖ్య సైతం ఆందోళన కలగజేస్తోంది. రాష్ట్రంలో ఇప్పటివరకూ దాదాపు 20వేల మందికి పైగా పోలీసులు కరోనా వైరస్ బారిన పడినట్లు అధికారులు గురువారం వెల్లడించారు. గడిచిన 24 గంటల్లో మహారాష్ట్రలో 364 మంది పోలీసులు కరోనా వైరస్ బారిన పడగా.. మరో నలుగురు మహమ్మారి కారణంగా ప్రాణాలు వదిలినట్లు తెలిపారు. 'రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 20వేల మందికి పైగా పోలీసులు కరోనా వైరస్ బారిన పడ్డారు. వారిలో 2వేలకు పైగా అధికారులే. వైరస్ సోకిన వారిలో 208 మంది ప్రాణాలు కోల్పోయారు. మరణించిన వారిలోనూ 21 మంది ఉన్నత స్థాయి అధికారులు ఉన్నారు. ప్రస్తుతానికి మొత్తం 3వేలకు పైగా యాక్టివ్ కేసులు ఉన్నాయి. 16వేల మందికి పైగా పోలీసులు కరోనా బారి నుంచి కోలుకున్నారు'అని అధికారులు వెల్లడించారు. మహారాష్ట్ర వ్యాప్తంగా కొవిడ్-19 నిబంధనలు ఉల్లంఘించిన ఘటనలకు సంబంధించి పోలీసులు 2లక్షలకు పైగా కేసులు నమోదయ్యాయి. దాదాపు 34వేల మందిని పోలీసులు అరెస్టు చేశారు. కొవిడ్ నిబంధనల ఉల్లంఘన విషయంలో పోలీసులు రూ.25 కోట్లు జరిమానా వసూలు చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 11లక్షల కరోనా కేసులు నమోదు కాగా.. 30వేల మంది మరణించారు. దాదాపు 7లక్షలకు పైగా కొవిడ్ నుంచి తిరిగి కోలుకున్నారు.






**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 18 :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రసిద్ధిగాంచిన హిందూ దేవాలయాలపై దాడులు, చోరీలు ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి జరుగుతున్నాయి. ఇది అధికార పార్టీ అసమర్థ పాలనకు నిదర్శనం అనే చెప్పాలి. దేవాదాయ శాఖ మంత్రివ ర్యులు పూచిక పుల్లను భూత అద్దంలో చూస్తున్నారు. అనే వ్యాఖ్యలు చేయడం నిజంగా వారి అసమర్థతను కప్పి పుచ్చు కోవడానికి ఇటువంటి వ్యాఖ్యలు చేస్తూ ఉంటే ముఖ్య మంత్రి కనీసం ఇలాంటి సునితమైన అంశంపై ప్రస్తావించక పోవడం మరింత దురదృష్టకరం. ఈ అసమర్థ ప్రభుత్వం పై మైనారిటీకు కూడా నమ్మకం పోయేలా వ్యవ హరిస్తున్న తీరు ఆంధ్ర రాష్ట్రంలో దుర్భర పరిస్థితులకు నిదర్శనం అనే చెప్పాలి. హిందూ సహోదరుల మనోభావాలను దెబ్బతీసేలా ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న సంఘ విద్రోహ శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు ఒక దీటైన జవాబు చెప్పి వారికి ప్రభుత్వం పై నమ్మకం కల్పించి భారత దేశం భినత్వంలో ఏకత్వం అనే నానుడికి బలము కలిగించాలి అని తెలుగుదేశం పార్టీ విజయన గరం పట్టణ మైనారిటీ నాయకులు షేక్ భాష డిమాండ్ చేశారు.

## విస్తృతంగా ఆమ్ ఆద్మీ ఆక్సిజన్ చెకప్ సేవలు



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 18 :** ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత ఆక్సిజన్ చెకప్ సేవలు విస్తృతంగా కొనసాగుతున్నాయని ఆ పార్టీ జిల్లా కన్వీనర్ కె. దయానంద్ తెలిపారు. శుక్రవారం నాడు జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వేస్టేషన్ ప్రాంతాలలో పార్టీ సభ్యులతో కలిసి ఆక్సిజన్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ కరోనా కేసులు రోజురోజుకి పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తుందని, కరోనా సోకినవారికి ఆక్సిజన్ లెవెల్స్ తగ్గుతాయని, ముందు గానే ఆక్సిజన్ చెక్ చేసుకోవడం వలన రక్తంలో ఆక్సిజన్ శాతం తెలుసుకోవచ్చని అన్నారు. ఆసుపత్రులకు వెళ్లకుండానే ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని అన్నారు. సేవా దృక్పధంతో పార్టీ కార్యకర్తలు నిరంతరం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బూరాడ శ్రీనివాస్, సైలాడ రమణ కిలాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 31లోగా నమోదుచేసుకోవాలి

### జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎమ్.అన్నపూర్ణమ్మ వెల్లడి

**శ్రీకాకుళం, వార్తావళి, సెప్టెంబర్ 18 :** భారత ప్రభుత్వంచే మైనారిటీ వర్గాల విద్యార్థిని, విద్యార్థులకు అందించే జాతీయ ఉపకార వేతనాల కొరకు వచ్చే నెల 31 లోగా నమోదు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎమ్.అన్నపూర్ణమ్మ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసారు. జిల్లాలోని ముస్లింలు, క్రైస్తవులు, బుద్ధులు, జైనులు, సిక్కులు, పార్శీకుల విద్యార్థినీ విద్యార్థులు నేషనల్ స్కాలర్ షిప్ పొందుటకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. 1 నుండి 5వ తరగతి విద్యార్థులకు ఏడాదికి రూ.1,000/-లు, 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు రూ.5వేలు, 11,12 తరగతి విద్యార్థులకు రూ.6వేలు, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు రూ.6వేల నుండి 12వేలు, వృత్తి విద్యా సాంకేతి విద్యార్థులకు రూ.25 వేల నుండి రూ.30 వేలు స్కాలర్ షిప్ పొందవచ్చని ఆమె చెప్పారు. 1 నుండి 10వ తరగతి విద్యార్థుల కుటుంబ ఆదాయం ఏడాదికి లక్ష రూపాయలు, ఆ తదుపరి విద్యార్థులకు రెండు లక్షల రూపాయలు, వృత్తి విద్యా సాంకేతిక విద్యార్థులకు రెండున్నర లక్షల రూపాయల లోపు ఆదాయం ఉండాలని ఆమె చెప్పారు. ఉపకార వేతనం పొందు విద్యార్థులు ముందు తరగతిలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని ఆమె స్పష్టం చేసారు. అర్హత గల విద్యార్థినీ విద్యార్థులు www.scholarships.gov.in వెబ్ సైట్ నందు అక్టోబర్ 31లోగా నమోదు చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు. ఇతర వివరాల కొరకు దుర్గా ప్రసాద్, జూనియర్ సహాయకులు 82475 54334, సూర్యానారాయణ, జూనియర్ సహాయకులు 94403 99588 నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చునని ఆమె ఆ ప్రకటనలో వివరించారు.

## ప్రమాదాల నివారణకు రోడ్ల ఆడిట్ చేపట్టాలి

### రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.హరిజవహర్ లాల్



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 18 :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పలు ప్రభుత్వ శాఖలు ఒక సంయుక్త కమిటీగా ఏర్పడి రోడ్ల ఆడిట్ నిర్వహించి ఆయా రోడ్లలో వున్న లోపాలను గుర్తించి సరిచేసే ప్రయత్నం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్ లాల్ ఆదేశించారు. రోడ్లు భవనాలు, పోలీసు, రవాణా తదితర శాఖల అధికారులు ఒక కమిటీగా ఏర్పాటై ఈ ఆడిట్ నిర్వహించాలన్నారు. గుంతలు పడివున్న రోడ్లు, ప్రమాదకర మలుపులు, వారపు సంతలు, విద్యాసంస్థలు వుండే ప్రదేశాల్లో వాటిని గుర్తించేలా సైనేజ్ బోర్డుల ఏర్పాటు, ప్రమాదాలకు ఆస్కారం వుండే ప్రదేశాలను, బ్లాక్ స్పాట్‌లను గుర్తించి ఆయా ప్రదేశాల్లో ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టాలనే అంశంపై ఒక కార్యాచరణ రూపొందించాలన్నారు. జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్ లాల్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల బస్సుల తనిఖీలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలని, బస్సుల కండిషన్ విషయంలో కఠినంగా నిబంధనల మేరకు అన్ని ప్రమాణాలతో బస్సులు వున్నదీ లేనిదీ నిర్ధారించుకున్న తర్వాతే వాటికి సర్టిఫికేట్ ఇవ్వాలన్నారు. సమావేశంలో నగర ట్రాఫిక్ డి.ఎస్.పి. ఎల్.మోహనరావు, జిల్లా విద్యాశాఖ అధికారి నాగమణి, రోడ్లు భవనాల శాఖ ఇ.ఇ. జి.వి.రమణ, ఆర్టీసీ డి.ఎం. బాపిరాజు, రవాణా శాఖ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పొట్టి దుస్తులు వేసుకునే మహిళలకు జరిమాన



పొట్టి దుస్తులు వేసుకునే మహిళలకు జరిమానాలు విధించేలా కంబోడియా ప్రభుత్వం రూపొందిస్తున్న చట్టం వివాదాస్పదంగా మారుతోంది. దీనికి సంబంధించి ముసాయిదా సిద్ధం చేశారని తెలిసి యువతులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ చట్టం ఆమోదం పొందితే, కంబోడియాలో శరీరం ఎక్కువగా కనిపించేలా మహిళలు 'పొట్టి' బట్టలు వేసుకోవడంపై నిషేధం అమలవుతుంది. అటు, పురుషులు కూడా అర్ధనగ్నంగా ఛాతీపై దుస్తులు లేకుండా తిరగకూడదు. ప్రభుత్వ తీరుపై ఆడాళ్లు ఆన్‌లైన్‌లో పిటిషన్ మొదలుపెట్టారు. సౌకర్యంగా అనిపించే దుస్తులను వేసుకుంటే ప్రభుత్వంకు వచ్చిన ఇబ్బందేమిటని యువతులు ప్రశ్నిస్తున్నారు. దేశంలోని కొందరు మహిళలు, యువతులు స్కర్టులు, షార్టులు, స్విమ్‌వేర్ ధరించి ఉన్నప్పటి ఫొటోలను, చట్టంపై తమ అభిప్రాయాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. ఈ చట్టం పేదలను మరింత అణగదొక్కి, సమాజంలో అసమానతలను మరింత పెంచే ప్రమాదం ఉందని కూడా కొందరు మహిళలు అభిప్రాయపడుతున్నారు.

## 14లక్షల మందికి పైగా పౌరుల్ని వెనక్కి తెచ్చాం

### కేంద్ర విదేశాంగ శాఖ ప్రకటన

**ఢిల్లీ:** కరోనాతో నెలకొన్న భయానక పరిస్థితులు, లాక్‌డౌన్ నేపథ్యంలో పలు దేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని వెనక్కి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం వందే భారత్ మిషన్ కార్యక్రమం చేపట్టిన చేసిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా ఇప్పటిదాకా ప్రపంచంలోని పలు దేశాల నుంచి 14లక్షల మందికి పైగా భారతీయ పౌరుల్ని స్వదేశానికి రప్పించినట్టు కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ మేరకు రాజ్యసభలో ఆ శాఖ సహాయ మంత్రి వి.మురళీధరన్ ఓ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో ఈ వివరాలు పేర్కొన్నారు. ప్రయాణికులు రిజిస్టర్ చేయించుకున్న వివరాల ఆధారంగా ఇప్పటివరకు 14,12,835 మంది భారతీయుల్ని వెనక్కి తీసుకొచ్చినట్టు ఆయన తెలిపారు. వీరిలో 56,874 మంది విద్యార్థులు కూడా ఉన్నట్టు తెలిపారు. వందే భారత్ మిషన్‌లో భాగంగా వీరందరనీ వెనక్కి తీసుకొచ్చినట్టు మంత్రి స్పష్టం చేశారు.

## యూకేలో భారత సంతతి వ్యక్తికి జీవిత ఖైదు



భార్యని అత్యంత కిరాతకంగా చంపిన ఓ భారత సంతతికి చెందిన వ్యక్తికి యూకే కోర్టు జీవిత ఖైదు విధించింది. భార్యని చంపడం.. జాలి దయ లేకుండా చేసిన దారుణ హత్య. ఎంతో భవిష్యత్తున్న ఓ యువతి ప్రాణాలు తీశావు. ఆమె తల్లిదండ్రులకు ప్రియమైన కుమార్తెను దూరం చేసి తీరని దుఃఖం కలిగించావు. అని న్యాయమూర్తి జస్టిస్ టిమోతీ స్పెన్సర్ బుధవారం నాటి తీర్పు సందర్భంగా కుమార్ ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేసింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే .. జిగుకుమార్ భావినిల వివాహం 2017లో జరిగింది. 2018లో కుమార్ ఆమెను తనతో బ్రిటన్ కు తీసుకెళ్లాడు. అయితే ఆ తర్వాత దంపతుల మధ్య విభేదాలు రావడంతో వారు విడివిడిగా నివశిస్తున్నట్టు తెలిసింది. ఇదిలా ఉండగా మార్చి 2 మధ్యాహ్నం 12:30 గంటలకు జిగుకుమార్ ఆమె ఇంటికి వెళ్లాడు. కొద్ది నిముషాలు మాట్లాడిన అనంతరం ఆమెపై కత్తితో పలుమార్లు దాడిచేసి అక్కడి నుంచి పారిపోయాడు. వైద్య సహాయం అందించేందుకు వచ్చిన వైద్యులు అప్పటికే ఆమె చనిపోయినట్టు నిర్ధారించారు. అంతేకాకుండా పోలీసుల దగ్గరకు పరుగెత్తుకెళ్లి.. జరిగిన విషయాన్ని వారికి చెప్పాడు. దీంతో జిగుకుమార్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసు పై విచారణ జరిపిన కోర్టు.. యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. గుజరాత్ కు చెందిన జిగు కుమార్ సోర్థి అనే యువకుడికి కనీసం 28 సంవత్సరాలు జైలులో గడపాల్సిందిగా బ్రిటన్ న్యాయస్థానం ఆదేశించింది. ఆ తర్వాత మాత్రమే పెరోల్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని లైసెస్టర్ షైర్ క్రౌన్ కోర్టు స్పష్టం చేసింది.

## గిరిశిఖర ప్రాంతాలలో రోడ్లుపై వచ్చిన విమర్శలను అధిగమించాలి

**పార్వతీపురం, వార్తావళి, సెప్టెంబర్ 18 :** రహదారి సౌకర్యాలు లేని గిరిశిఖర గ్రామాల సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి పేర్కొన్నారు. శుక్రవారం ఉప ముఖ్య మంత్రి, గిరిజన శాఖామాత్యులు పాముల పుష్ప శ్రీవాణి , ఐ.టి.డి. ఎ ప్రాజెక్ట్ అధికారి ఆర్.కూర్మనాథ్, ప్రాజెక్టు అధికారి ఛాంబర్ లో పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్ తదితర



ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు, గిరిశిఖర గ్రామాల్లో నివసించే గిరిజనులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడానికి కావాల్సిన ప్రతిపాదనలను కూడా సిద్ధం చేయాలని ఆదేశించారు. అయితే చాలా యేళ్ళగా సరైన రోడ్లు లేక డోలీలపై రోగులను తరలించే గిరిశిఖర గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఆమె అధికారులను ఆదేశించారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి, గిరిశిఖర ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుందన్నారు. అయితే నేటి వరకు 280పైగా డోలి సమస్య ఉన్న గ్రామాల అనుసంధానం కొరకు ప్రతిపాదనలు ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా పంపారని, వాటి కోసం సుమారు 411 కోట్లు నిధులను కేటాయించటం జరిగిందని అధికారులు తెలిపారు. సమస్య ఉన్న ప్రతీ చోటా సీసీ లేదా బీటీ రోడ్డు లతో అనుసంధానం చేయాలని ఆమె పేర్కొన్నారు. అధికారులు నిరంతరం క్షేత్రస్థాయి పర్యటనలు చేయడం ద్వారా సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి పరిష్కరించే ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశానికి ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ (పి. ఐ. యు) ఎస్.ఇ లు, ఇఇ లు, ట్రైబల్ వెల్ఫేర్ ఇ.ఇ, అటవీశాఖ డి.ఎఫ్. ఓ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకి 90ని పాటు గొప్పదనం పాఠాలు !



కిమ్ జోంగ్ ఉన్ .. ఆ పేరే ఒక సంచలనం. ఆయన ఏం చేసినా.. ఏం మాట్లాడినా అంచనాలకు మించి సంచలనాలు సృష్టిస్తారు. కిమ్ 2011లో ఉత్తర కొరియా పాలకుడు కావడం కూడా ఓ సంచలనమే. చాలా తక్కువ రాజకీయ సైనిక అనుభవంతో ఆయన పాలకుడయ్యారు. ఉత్తర కొరియా మాజీ పాలకుడు కిమ్ జోంగ్ ఇల్ 2011 డిసెంబరు 17వ తేదీన మరణించారు. అప్పటికే తన చిన్నకొడుకైన కిమ్ జోంగ్ ఉన్ ను తన వారసుడిగా తీర్చిదిద్దుతున్నారు. తండ్రి మరణం తర్వాత కేవలం పదిహేను రోజుల్లోనే పార్టీ అధ్యక్షుడిగా దేశ సైన్యాధిపతిగా నియమితులైన యువ కిమ్ తండ్రికి తగ్గ తనయుడని గుర్తింపు పొందారు. అప్పట్నుంచి ఆయన ఉత్తర కొరియా ఆయుధ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లటంపై ఆసక్తి ప్రదర్శించారు. ఎన్నో అణ్వాయుధాలు క్షిపణుల పరీక్షలకు ఆదేశాలిచ్చారు. అమెరికాతో చారిత్రాత్మక చర్చలు జరిపారు. దక్షిణ కొరియాతో సంబంధాలను మెరుగుపర్చుకునేందుకు చర్యలు తీసుకున్నారు. అయన తీసుకునే ఏ నిర్ణయం అయినా కూడా ఒక సంచలనమే. ఉత్తర కొరియాను ప్రపంచం నుంచి వేరు చేసిన ఈ అధినేత ఆగడాలు గురించి తెలిస్తే.. మనం ఎంత స్వేచ్ఛగా బతుకుతున్నామో అర్థమవుతుంది. కేవలం కిమ్ మాత్రమే కాదు. అతడి కుటుంబం మొత్తం అంతే. వారికి ఎవరైనా ఎదురైతే సొంతవాళ్లని కూడా చంపేయడం వారి ఆనవాయితీ. అలాంటి ఆ ప్రభుత్వంలోని అధికారులు ఆ దేశంలో నివసించే ప్రజల పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. కిమ్ తనని తాను దైవంగా భావిస్తాడు. ఈ సందర్భంగా ప్రజల కోసం కొన్నాళ్ల కిందట తన బయోగ్రఫీని విడుదల చేశాడు. అందులో.. తాను రెండు ఇంద్ర దనస్సుల మధ్య నుంచి పుట్టానని ఆ సమయంలో ఆకాశంలో కొత్తగా ఓ నక్షత్రం పుట్టిందని తెలిపాడు. అంతేకాదు.. అతడికి వాతావరణాన్ని కంట్రోల్ చేసే పవర్ కూడా ఉదంట. దైవం పుట్టించిన కారణ జన్ముడనని కిమ్ భావిస్తుంటాడు. ఉత్తర కొరియాలో ఈ ఏడాది 2020 కాదు. అక్కడ ప్రస్తుతం 107వ సంవత్సరం నడుస్తోంది. అది కిమ్ ప్రపంచం. ఉత్తర కొరియాలో జులై 8 డిసెంబరు 17 తేదీల్లో ఎలాంటి వేడుకలు నిర్వహించకూడదు. కనీసం పుట్టిన రోజు కూడా చేసుకోకూడదు. ఎందుకంటే.. కిమ్ తాత కిమ్ 2 సంగ్ కిమ్ తండ్రి కిమ్ జంగ్ 2లు ఆ తేదీల్లోనే చనిపోయారు. ఉత్తర కొరియా పిల్లలకు ప్రపంచ చరిత్రతో పనిలేదు. వారికి కేవలం కిమ్ పూర్వికులు కిమ్ జంగ్ 1 కిమ్ జంగ్ 2ల చరిత్రను బోధిస్తారు. ఈ తరుణంలోనే ఉత్తర కొరియాలో నర్సరీ చదివే విద్యార్థులకు రోజుకు 90 నిమిషాల పాటు కిమ్ జోంగ్ ఉన్ గొప్పతనం పై పాఠాలు నేర్చుకోనున్నారు. కిమ్ సోదరి యో జాంగ్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేయగా.. గత నెల నుంచి పిల్లలకి ఈ పాఠాలు చెప్పడం మొదలుపెట్టారు. ఉత్తర కొరియా నాయకత్వంపై నమ్మకం విశ్వాసం పెంచే ఉద్దేశంతో దీన్ని అమలు చేస్తున్నారు.

## వృద్ధులకు, వికలాంగులకు చేతి పరికరాలు పంపిణీ



**రాజంపేట, వార్తవళి, సెప్టెంబర్ 18:** నరేంద్రమోడీ 70వ జన్మదినం సందర్భంగా "సేవా సప్తాహం-2020 పేరుతో జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా ఐదవరోజు కడప జిల్లా రాజంపేట ఆర్.వి.ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం బీజేపీ నాయకులు వికలాంగులకు, వృద్ధులకు చేతికర్రలు, వాకర్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాజంపేట బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ వృద్ధులకు,వికలాంగులకు చేతి పరికరాలు ఇవ్వడం చాలా శుభపరిణామం అన్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అగ్ర దేశంగా నిలపడానికి పాటు పడుతున్న మన దేశ ప్రధానమంత్రి కృషి అనిర్వచనీమైనదని,వారు దేశానికి చేస్తున్నసేవలు చాలా గొప్పవి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ రాజు,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పట్టుపోగుల ఆదినారాయణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విజయేంద్ర బాబు,పట్టణ అధ్యక్షుడు ఎం.వెంకట సుబ్బయ్య నాయుడు,జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల అధ్యక్షురాలు బి ప్రభావతి, మాజీ మండల అధ్యక్షులు పి.పాపయ్య, మండల ఉపాధ్యక్షుడు డాక్టర్ వేణు ప్రసాద్, నరసింహరాజు,కళావతి,రాము, శంకర్ రాజు,మణి,సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## జిఓ నెంబర్ 17ను రద్దు చేయాలి




**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 18 :** భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మజ్జి ఆది బాబు విశాలాంధ్ర విజయనగరం టౌన్ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ నిధి నుండి ఇతర శాఖలకు మళ్లించాలని ఇచ్చిన జీవో నెంబర్ 17 రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియం (ఏఐటియుసి) జిల్లా అధ్యక్షులు మజ్జి ఆది బాబు డిమాండ్ చేశారు శుక్రవారం స్థానిక అమర్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 17 ద్వారా సుమారు 450 కోట్లు సంక్షేమ నిధి నుండి ఇతర శాఖలకు మళ్ళించడం జరుగుతుందన్నారు కార్మికులకు ఆదుకునేందుకు సెస్ ద్వారా వసూలు చేసిన సొమ్ము ఇతర శాఖలకు ఖర్చు పెట్టడం సమంజసం కాదన్నారు రాష్ట్రంలోని 22 లక్షల భవన నిర్మాణ కార్మికుల ను ఏవిధంగా ఆదుకోని ప్రభుత్వం 450 కోట్ల ను మళ్ళించడం దుర్మార్గపు చర్య అన్నారు ప్రభుత్వం నుండి లబ్ధి పొందేందుకు ఇంత వరకు 14 లక్షల మంది కార్మిక శాఖ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు కరోనా సమయంలో కార్మికులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రెండు వందల కోట్లను కార్మికులకు ఇవ్వలేదన్నారు కరోనా సమయంలో పనులు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ప్రతి కార్మికులకు పదివేల రూపాయలు మరియు నెలకు 10 కిలోల బియ్యం ఇవ్వాలన్నారు.

అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇసుక నూతన విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా అనేక మంది కార్మికులు పనులు లేక ఇబ్బందులకు పడుతున్నారన్నారు కావున ప్రభుత్వం వెంటనే ఇసుక విధానం పై పునరాలోచించి పాత విధానాన్నే అమలు చేయాలన్నారు భవన నిర్మాణ కార్మికులకు ఆదుకునేందుకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఆల్తి చినమారయ్య, సరగడ సత్తిబాబు పాల్గొన్నారు.



విజయనగరం జిల్లా పోలీసుశాఖలో పనిచేస్తూ, ప్రజలకు సేవలందించి, కొవిడ్ 19 బారిన పడిన పోలీసులు సంపూర్ణ ఆరోగ్యంతో సెప్టెంబర్ 18న విధులకు హాజరు కాగా, వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షించేందుకు డాక్టర్ సలహాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను వైద్యుల సహకారంతో వివరించడమైనది.

**- వార్తావళి, విజయనగరం**

# సంపాదకీయం

## నిషా నీడ

ఒకసారి వచ్చి, తగ్గిపోయిన వారికి కరోనా మరోసారి సోకే ప్రమాదం లేకపోలేదని ఈ మధ్య వార్తలు వస్తున్నాయి. అట్లా సోకిన ఉదంతాలు కూడా తెలుస్తున్నాయి. రోజుకు లక్ష కొత్త కేసులు వచ్చే స్థాయికి భారతదేశం చేరుకుంది. అమెరికా, బ్రెజిల్ తరువాత మనమే ఉన్నాము. ఆంధ్రప్రదేశ్‌లో మరణాలు ఐదువేలు దాటగా, తెలంగాణ వెయ్యిని చేరుకుంటోంది. దేశంలో వ్యాధి ఆరోహణ దశలోనే ఉన్నది కానీ, తగ్గుముఖంలో లేదు. వ్యక్తిగతంగా రెండోసారి సోకడం సరే, దేశంలోనే మరోసారి వస్తే? పతాకస్థానానికి చేరి తగ్గుతున్న దశలో కానీ, ముందుగానే తగ్గిపోయిన ప్రాంతాలలో గానీ కరోనా తిరగబెడితే? అంటే, దేశంలో రెండోసారి ఉధృతి సంభవిస్తే? మన వైద్య, ఆరోగ్య యంత్రాంగం, నిపుణులు, అధికారులు, నాయకులు ఈ విషయమై ఆలోచిస్తున్నారా? వ్యాక్సిన్ త్వరలో రానున్నదిలెమ్మన్న ధీమాతో ఉన్నారా? వ్యాక్సిన్ త్వరలో వస్తే అంతకు మించి సంతోషం ఏముంటుంది? టీకా పంపిణీ మొదలయ్యాక కూడా, అనేక సమస్యలుంటాయి. అత్యవసర శ్రేణుల వారికి మొదట అందజేస్తామని అంటున్నారు. తక్కినవారికి అందరికీ అందడానికి సమయం పడుతుంది. ఈ లోగా, టీకా అందని చోట్ల రెండోసారి కరోనా సోకవచ్చు. టీకా దేశంలో అందుబాటులోకి ఎప్పుడు వస్తుందో ఖచ్చితంగా తెలియదు, వచ్చాక, ఈ పరిస్థితి మొత్తంగా అదుపులోకి రావడానికి ఎంతకాలం పడుతుందో తెలియదు. ఈ అనిశ్చిత భవితవ్యాన్ని ఎదుర్కొనడానికి ప్రభుత్వానికి ఒక ప్రణాళిక ఉండాలి. ఉన్నదా?భారత ప్రధాని నరేంద్రమోదీ కరోనా సంక్షోభాన్ని ఎదుర్కొనలేక, ప్రజల దృష్టిని మళ్లించే పనిలో పడ్డారని సుప్రసిద్ధ బ్రిటిష్ దినపత్రిక 'ది గార్డియన్' గత ఆదివారం నాడు తన సంపాదకీయంలో వ్యాఖ్యానించింది. ప్రపంచం మొత్తంలో రోజువారీ కొత్త కొవిడ్–19 కేసుల సంఖ్యలో మూడో వంతు తమ దేశం నుంచే వస్తుంటే, స్థూల దేశీయోత్పత్తి పావు వంతు కుదించుకుపోతే%--% కరోనా వ్యాప్తి పెద్దగా లేనట్టు నిశ్చింతగా కనిపించడం ఆ పత్రికకు విడ్డూరంగా కనిపించింది. పోయిన నెలలో జరిగిన రామాలయ నిర్మాణారంభ కార్యక్రమం, తన అభిమానుల్లో ఉద్వేగాలను రగిలించడానికి, కరోనా సంక్షోభం ఉనికిని నిరాకరించడానికి నిర్వహించినదిగా ఆ సంపాదకీయం అభిప్రాయపడింది. రెండో సారి ముంచుకువచ్చే కొవిడ్, మొదటి దఫా కంటె తీవ్రంగా ఉంటుందని 'ది గార్డియన్' హెచ్చరించింది. "మొదటి దశలో వైరస్ నగరాల్లో వ్యాపించింది. అక్కడ ఉత్తమ వైద్యసదుపాయాలున్నాయి. రెండో విడత వ్యాప్తి వైద్యసదుపాయాలు లేని గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతోంది" అని ఆ పత్రిక రాసింది. పత్రికల్లో, ప్రసారసాధనాల్లో కరోనా వార్తలు పెద్దగా కనిపించకుండా, ఇతర సమాచారంతో నింపడానికి అన్ని ప్రభుత్వాలూ ప్రయత్నిస్తున్నాయి. ప్రస్తుతం చేస్తున్నదానికి మించి, మరేమీ చేయనక్కరలేదని, లేదా చేయలేమని చేతులెత్తేసిన రాష్ట్రప్రభుత్వాలు, టీకా రాకడ కోసం ఎదురుచూస్తున్నాయి. వాటిని కూడా పూర్తిగా తప్పు పట్టడానికి లేదు. పన్ను ఆదాయం పడిపోయింది. కేంద్రం పరిహారం ఇవ్వదు. ప్రత్యేకంగా ఏ సాయమూ అందించదు. పైగా, అప్పు తెచ్చుకోమంటుంది. ప్రజాజీవితాన్ని దాదాపుగా పూర్తిస్థాయిలో అనుమతిస్తున్నారు. మనుగడ కోసం బయట సంచరించక తప్పదు. భద్ర గృహాలున్నవారు, భద్ర ప్రయాణ సదుపాయాలున్నవారు సురక్షితంగా ఉండే అవకాశాలు ఎక్కువ. ఇరుకు ఇళ్లలో కిక్కిరిసి జీవించేవారికి, ప్రజారవాణా సాధనాలను ఉపయోగించక తప్పనివారికి, జనసమ్మర్దంతో వ్యవహరించవలసి వచ్చేవారికి భద్రత తక్కువ. ఆంధ్రప్రదేశ్‌లో అయితే, కరోనా మృత్యురూపంలో విలయతాండవం చేస్తున్నది. కరోనా వల్ల ఉత్పన్నమయిన పరిస్థితిని చర్చించడానికి కూడా ప్రభుత్వాలకు మనస్కరించడం లేదు. చిన్నపాటి చర్చతో కరోనా అంశాన్ని ముగించిన తెలంగాణ శాసనసభలు, కరోనా తీవ్రత కారణంగానే అర్థాంతరంగా సమావేశాలు ముగించుకున్నాయి. తెలంగాణతో సహా రాష్ట్రాల్లో కరోనా బాధితుల గణాంకాలను తగ్గించి చూపుతున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలలో వ్యాప్తి పెరిగితే, పూర్తి సమాచారం వెల్లడికి ఇంకా అనేక అవరోధాలుంటాయి. ప్రజలు పెద్దగా ఆందోళన చెందకుండా ఉండడానికి తప్ప, సంఖ్యను తగ్గిస్తే ఏమి ఉపయోగం? కరోనా పర్యవసానాలలో మరణం ఒక పార్శ్వం మాత్రమే. కోట్లాది మందికి జీవనాధారాలు తగ్గిపోవడం, ఆదాయాలు పోవడం లేక పడిపోవడం, రుణాలు తీర్చలేకపోవడం వంటి అనేక సమస్యలు ఉన్నాయి. వలస కార్మికులు పట్టణాల నుంచి తమ తమ స్వస్థలాలకు వెళ్లారు. అక్కడ వారికి గ్రామీణ ఉపాధి పథకం వంటివి అండగా ఉంటూ వచ్చాయి ఆ పథకాన్ని మరిన్ని రోజులకు విస్తరించడం, మరింత మందికి విస్తరించడం– అసంఖ్యాకులను ఆకలి నుంచి రక్షిస్తుంది. కానీ, ఈ నెలతో నిధులు ముగిసిపోయే ఆ పథకాన్ని పొడిగించడానికి కేంద్రానికి ఇష్టం లేదు.

## సెప్టెంబర్ 19 తెలుగు భాషా పండితుడు తాపీ ధర్మారావు జయంతి

**తెలుగు మాధ్యమాల దినోత్సవం**

**1887 : తెలుగు రచయిత, తెలుగు భాషా పండితుడు, హేతువాది మరియు నాస్తికుడు తాపీ ధర్మారావు నాయుడు జననం (మ.1973).**

**1911 : కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, పద్మభూషణ్ పురస్కారం పొందిన బోయి భీమన్న జననం (మ.2005).**

**1924 : సుప్రసిద్ధ నిజాం వ్యతిరేక పోరాటయోధుడు మరియు న్యాయవాది కాటం లక్ష్మీనారాయణ జననం (మ.2010).**


**1965 : యునైటెడ్ స్టేట్స్ నావికాదళ అధికారిణి మరియు నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ జననం.(చిత్రంలో)**

**2014 : ప్రముఖ మాండలిన్ విద్వాంసుడు ఉప్పలపు శ్రీనివాస్ మరణం (జ.1969).**



ధర్మారావు 1887 సంవత్సరంలో సెప్టెంబర్ 19న ప్రస్తుతం ఒరిస్సాలో ఉన్న బెర్హంపూరు (బరంపురం ) లోని ఒక తెలుగు కుటుంబములో జన్మించాడు. ఈయన మాలపిల్ల, రైతుబిడ్డ మొదలైన సినిమాలకు సంభాషణలు రాశాడు. ఈయన ప్రాథమిక విద్యను శ్రీకాకుళంలో, మెట్రిక్యులేషన్ విజయవాడలో, పర్లాకిమిడిలో ఎఫ్.ఏ. వరకు చదువుకొని మద్రాసులోని పచ్చయప్ప కళాశాలలో చేరాడు. పర్లాకిమిడిలో చదివే రోజులలో వ్యవహారిక భాషావేత్త అయిన గిడుగు రామ్మూర్తి ఈయనకు గురువు కావటం విశేషం.ధర్మారావు తల్లి పేరు నరసమ్మ. తండ్రి అప్పన్న. వీరి ఇంటి పేరు మొదట్లో "బండి" లేదా "బండారు" కావచ్చును. అప్పన్న తాత లక్ష్మయ్య కొంతకాలం మిలిటరీలో పనిచేశాడు. తరువాత తాపీ పనిలో మంచి పేరు తెచ్చుకొన్నాడు. అలా అతనికి శ్రీకాకుళంలో "తాపీ లక్ష్మయ్యగారు" అన్న పేరు స్థిరపడిపోయిందట. కల్లికోట రాజావారి కళాశాలలో గణిత ఉపాధ్యాయులుగా పనిచేశాడు. 1910 ప్రాంతంలో కొందరు మిత్రులతో కలిసి బరంపురంలో వేగుచుక్క గ్రంథమాలను స్థాపించాడు. ఇతని తొలి రచన 1911లో 'ఆంధ్రులకొక మనవి' అనే పేరుతో విలువడింది. పత్రికా నిర్వహణలో ఇతని నేర్పు అనన్య సామాన్యమైనది. కొండెగాడు, సమదర్శిని, జనవాణి, కాగడా మొదలైన పత్రికలు ఇతని ప్రతిభకు నిదర్శనాలు. ఇతను 1973 మే 8న మరణించాడు. తెలుగు సినిమా దర్శకులు తాపీ చాణక్య ఇతని కుమారుడు.


## పరమాత్మతో సంయోగం!



ప్రాణంతో వున్న మానవ దేహాన్ని మనం 'మనిషి' అంటున్నాం. పలుకరింపవలసి వచ్చినప్పుడు పేరు పెట్టి పిలుస్తాం. ప్రాణమున్న జంతువును ఆ జంతుజాతికి చెందిన పేరుతో పిలుస్తున్నాం. ప్రాణం పోయిన తర్వాత జంతు శరీరాన్ని 'కళేబరం' అంటాం. ఆ శరీరం మానవునిదైతే 'ఇది ఫలానా ఆయన శవం' అనీ అంటాం. ఒక మనిషి బతికి వున్నాడా లేదా అని నిర్ధారించుకోవడానికి మనకున్న గీటురాయి ఆ మనిషి దేహంలో వుండే 'చైతన్యం'. ఈ చేతనత్వం వుంటేనే మనిషి, లేకుంటే శవం. ప్రతి ప్రాణి దేహంలోనూ సూక్ష్మాతి సూక్ష్మరూపంలో 'పరమాత్మ అంశ' ఉంటుంది. దానినే 'జీవాత్మ' అంటారు. ఇది చైతన్యభరితం. దీని కారణంగానే మానవ దేహం చైతన్యవంతమై ఉంటున్నది. జీవాత్మ విడిచిపెట్టి వెళ్లిన చైతన్యరహిత దేహమే 'శవం'. జీవాత్మ తొలుత 'కారణ దేహాన్ని' ధరిస్తుంది. 'కారణ దేహం'తో కూడిన జీవాత్మ 'సూక్ష్మ శరీరం'లోకి ప్రవేశిస్తుంది. 'కారణ, సూక్ష్మ శరీరాల'ను ఒకదానిపై ఒకటిగా ధరించిన జీవాత్మ 'స్థూలదేహ ధారణ' చేస్తుంది. మనం మనల్నిగా గుర్తు పెట్టుకొనేందుకు ఉపకరించే మన ఈ శరీరం పేరు 'స్థూలదేహం'. ఇది జీవాత్మ ధరించిన మూడవ శరీరమన్న మాట. జీవాత్మ చైతన్యమే 'స్థూల–స్థూక్ష్మ–కారణ' శరీరాలతో ఆయా దేహాల చైతన్యంగా ప్రతిఫలిస్తుంది. 'స్థూలదేహం'లోని చైతన్యాన్ని 'వైశ్వుడని', 'సూక్ష్మదేహ' చైతన్యాన్ని 'తైజసుడని', 'కారణ దేహ' చైతన్యాన్ని 'ప్రాజ్ఞుడని' చెప్తారు. నిండు ప్రాణంతో వున్న మన చైతన్యం ఏకకాలంలో మూడు స్తరా(స్థాయి)లలో ప్రవహిస్తుంటుందన్నమాట. లోక వ్యవహారానికి పనికి వచ్చే 'వైశ్విక చైతన్యం' కాస్త అటూ ఇటుగా మనందరిలోనూ సమంగానే ఉంటుంది. సాధనద్వారా ఈ వైశ్వుడు తైజసునితో లంకెను కలుపు కొనేందుకు వీలవుతుంది. మన సాధన తీవ్రతరమైనప్పుడు ప్రాజ్ఞుడుకూడా అందు బాటులోకి వస్తాడు. మానవుడు త్రివిధావస్థలలో జీవిస్తాడు. అవి: జాగ్రద, స్వప్న, సుషుప్తావస్థలు. జాగ్రదవస్థకు వైశ్వుడు, స్వప్నావస్థకు తైజసుడు, సుషుప్తావస్థకు ప్రాజ్ఞుడు అధిపతులు. మనిషి మేలుకొని ఉండటం 'జాగ్రదవస్థ'. నిద్రావస్థలో రెండు దశలు ఉంటాయి. మొదటిది స్వప్నావస్థ. రెండవది గాఢనిద్ర లేదా సుషుప్తి. 'మాగన్ను' అన్న లోక వ్యవహారం ఒకటి వున్నది. 'నిద్ర పడుతున్న దశ' అన్నమాట. అలికిడులన్నీ వినపడుతూనే ఉంటాయి. కానీ, మనం ఆ అలికిళ్లకు స్పందించకుండా నిద్రలోకి జారుకుంటాం. సరిగ్గా, ఈ దశలోనే 'స్వప్నావస్థ' ప్రారంభమవుతుంది. అంటే, కలలు వస్తుంటాయి. కలలు ఆగిపోయి, 'గాఢనిద్ర' పడుతుంది. మరల కలలు వస్తవి. తదుపరి మెలకువ వస్తుంది. స్వప్నావస్థలో వైశ్వుడు నిద్రపోతుంటే తైజసుడు, ప్రాజ్ఞుడు మేలుకొని ఉంటారు. కలలోని అనుభవాలన్నీ తైజసునివి. అంటే, సూక్ష్మదేహానివన్న మాట. ప్రాజ్ఞుడు కేవలం సాక్షిగా మాత్రమే ఉంటాడు. సుషుప్తిలో వైశ్వుడు, తైజసుడు నిద్రపోతారు. ప్రాజ్ఞుడు మేలుకొనే ఉంటాడు. అంటే, కారణ దేహానికి నిద్ర ఉండదన్నమాట. సుషుప్తిలో ఉన్న దేహానికి సంబంధించిన ప్రాజ్ఞుడు, తైజసుడు నిద్ర లేచేలోపు 'పరమాత్మ సంయోగాన్ని పొందే అవకాశం' ఉంటుంది. ఇదే 'తురీయావస్థ'. ఒక్కోసారి ఉదయాన్నే నిద్ర లేవగానే మనసు ఉల్లాసభరితంగానూ, ఉత్సాహ పూరితంగాను ఉంటుంది. శరీరం వినూత్నమైన శక్తిని సంతరించు కొన్నట్లుగా అనిపిస్తుంది. దీనికి కారణం, ఆ రాత్రి గాఢనిద్రలో ఉండగా, మనలోని 'ప్రాజ్ఞుడు పరమాత్మతో మాట్లాడి వచ్చాడని' అర్థం. వైశ్వునికి, తైజసునికి, ప్రాజ్ఞునికి వుండే లంకెను నిరంతరమూ జాగరూకతతో జాగ్రదవస్థలో సైతం చైతన్యభరితంగా నిలిపి వుంచుకొనేవారు మహాత్ములు, మహర్షులు అవుతారు. అలాంటి వారిలో ఒకరే మన రామకృష్ణ పరమహంస.

## దశరథునికి కనిపించిన దృశ్యం

(నిన్నటి తరువాయి)



అమ్మో! నువ్వు మామూలు మనిషివి కాదు, నరరూప రాక్షసుడివి." అన్నది కౌసల్య. నెత్తీనోరూ మొత్తుకుంది. కుమిలి కుమిలి ఏడవసాగింది.నిజమే! తను నరరూపరాక్షసుడే! రాక్షసుడు కాబట్టే ఇంత ఘోరం జరిగినా ఇంకా ప్రాణాలతో ఉన్నాడు. మనిషి అయితే ఏనాడో చచ్చిపోయేవాడనుకున్నాడు దశరథుడు. కన్నతల్లి కడుపుమంట, ఎంతటి మాటనయినా అనగలుగుతుంది. అందుకే కౌసల్య భర్తని గాని, రాజనిగాని చూడకుండా నిష్ఠూరాలాడింది, తప్పులేదనుకున్నాడు. బాధలో అన్నా, కోపంలో అన్నా కౌసల్య నిజాలే పలికింది. అవును! తాను మాట తప్పలేకపోయాడు. మాట కోసమే మరణాన్ని కొని తెచ్చుకుంటున్నాననుకున్నాడు దశరథుడు. ఏ జన్మలో ఏ పాపం చేశానో అనుకున్నాడు. లీలగా ఏదో గుర్తొచ్చింది. బాణం దెబ్బకి విలవిల్లాడుతున్న ముని కుమారుడు కనిపించాడు. ఆ! అవును! ఏ జన్మలోనో కాదు, ఈ జన్మలోనే పాపం చేశానను కున్నాడు దశరథుడు. గొల్లుమన్నాడు. ఏడుస్తున్న కౌసల్యను చూసి, ఆమెకు చేతులెత్తి నమస్కరించాడు."దేవీ, నువ్వు నన్ను ఎన్ని మాటలన్నా నేను బాధపడను. నిజమే, నేను తప్పు చేశాను, ఒప్పు కుంటున్నాను, నన్ను క్షమించు దేవీ, క్షమించు." అన్నాడు. ఆమె పాదాలను పట్టుకోబోయాడు. దశరథుణ్ణి వెనక్కి నెట్టి, కాళ్ళను ముందుకు లాక్కుంది కౌసల్య. నోరు నొక్కుకుని రోదించింది. కాస్సేపటికి చేతులు జోడించి నమస్కరిస్తూ, దశరథుని ఒడిలో వాలిపోయిందామె. మరింతగా కన్నీరుపెట్టుకుంది."రాముడు అరణ్యాలకు వెళ్ళిపోయి అయిదురోజులయిందయ్యా! ఈ అయిదు రోజులూ అయిదుయుగాలనిపించాయి. బాధను తట్టుకోలేక, కట్టుకున్న భర్తవని, మహారాజవని కూడా చూడక నిన్ను నానా మాటలూ అన్నాను. తప్పునాదయ్యా! నువ్వు నన్ను క్షమించాలి." అన్నది కౌసల్య. దశరథుని పాదాల మీద వాలిపోయింది. 'నేను మాటంటే మాటే! మాట మీద నిలబడ తాను, మాట తప్పనంటూ కైకకి రాజ్యాన్ని కట్టబెట్టి, నా కడుపు కొట్టావు కదయ్యా! నేనేం పాపం చేశాను, నా పిల్లల్ని నా నుండి దూరం చేశావు?" దశరథుణ్ణి అడిగింది కౌసల్య. సమాధానం లేదు రాజు దగ్గర నుంచి. బిక్కచచ్చి చూస్తున్నాడంతే!"మీరు మగాళ్ళయ్యా! అడవులూ, కొండలూ అన్నీ దాటిపోగలరు. ఆడది దాటగలదా చెప్పు? సీత ఎంత సుకుమారో నీకు తెలీదా? అలాంటి సుకుమారి ఎండకి ఎండి, వానకి తడిసి, చలికి వణుకుతూ ఎంత బాధపడుతోందో? పొద్దునే మంగళవాద్యాలతో మేలుకునే సీత, ఇప్పుడు ఏ మృగాల గర్జనలకు మేలుకోవాలో? అసలు నిద్రపోతోందో లేదో!" బోరుమంది కౌసల్య."నా రాముడు ఇంద్రధ్వజం లాంటివాడు. అలాంటి వాడు ఎక్కడ పడుకున్నాడో? ఎలా ఉన్నాడో?" అన్నది కౌసల్య. దశరథుని చూసింది."కన్నబిడ్డలను అడవుల పాలు చెయ్యమని ఏ ధర్మశాస్త్రంలో ఉందయ్యా, ఏ ధర్మశాస్త్రంలో ఉంది, అలా చేశావు." అడిగింది."ఆడదానికి మొదటి దిక్కు మొగుడే! తర్వాతే పిల్లలూ, ఇతర బం?ధువులూను. బంధువులన్నవారు నాకెవరూ లేరు. ఏనాడో పోయారు. పిల్లలా అడవుల పాలయ్యారు. పిల్లలతో అడవులకు పోదామంటే, నువ్వు బతికి ఉన్నావు. నువ్వు బతికి ఉండగా నేనెలా పోతాను, పోలేను. అది ధర్మం కూడా కాదు. ఇటు నిన్ను వదులుకోలేను, అటు పిల్లల్ని వదులుకోలేను, నేనెలా బతకాలయ్యా? నన్నెలా బతకమంటావు?" దశరథుని ముఖంలో ముఖం పెట్టి, గట్టిగా అరిచింది కౌసల్య. ఆ అరుపునకు కళ్ళు మూసుకుని రోదించసాగాడు దశరథుడు."నువ్వు చేసిన ఈ పనికి ఆ కైకా, ఆమె కొడుకు భరతుడూ తప్ప ఇంకెవరూ ఆనందించరయ్యా! ఆనందిస్తున్నారని నువ్వు అనుకుంటే అది భ్రమే." అంది."నీకో సంగతి తెలుసా? నా కొడుకు రాముడు అభిమానధనుడు. అతను పద్నాలుగేళ్ళ అనంతరం, రాజ్యానికి తిరిగి వచ్చినా, తమ్ముడు ఏలిన రాజ్యాన్ని స్వీకరించడయ్యా, స్వీకరించడు. ఎంగిలికూడు ముట్టడుగాక ముట్టడు. ఇంకో జంతువు తినగా మిగిలిన మాంసాన్ని పులిలాంటిదే ముట్టదు, అలాంటిది నా కొడుకు, నరశార్దూలం, తమ్ముడు ఏలిన రాజ్యాన్ని తీసుకుని, తగుదునమ్మా అంటూ ఏలుతాడనుకున్నావా? ఏలడుగాక ఏలడు.

(మిగతా రేపటి సంచికలో)

## ఈ డైట్‌తో కరోనాను అడ్డుకుందాం!



ఎలాంటి జలుబుకైనా బలవర్ధకమైన ఆహారం అవసరం. అలాగే కరోనా నియంత్రణకు కూడా రోగనిరోధక శక్తి పెంచుకోవడం ఎంతో ముఖ్యం. ఇమ్యూనిటీ పెంచుకునేందుకు తోడ్పడే ఫుడ్స్ కొన్ని ఉన్నాయి. వీటితో కరోనా బారిన పడ కుండా ఉండవచ్చు అంటు న్నారు ఆహారనిపుణులు. నిత్యం బలవర్ధకమైన బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవాలి. అల్పాహారంలో నిమ్మజాతికి చెందిన కమలాపండు, నిమ్మ, ద్రాక్షపండ్లు తప్పనిసరిగా ఉండాలి. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధకశక్తిని పెంచడమే కాకుండా కేన్సర్‌ను సైతం అడ్డుకుంటాయి. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా చూస్తాయి. బొప్పాయి చర్మానికి ఎంతో మంచిది. ఇందులోని ఫొటో న్యూట్రి యంట్స్, యాంటీ ఆక్సిండెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. పచ్చి బొప్పాయి ముక్కలు తింటే బ్లడ్ షుగర్, కొలెస్ట్రాల్ నిలకడగా ఉంటుంది. బొప్పాయి తినడం వల్ల జీర్ణక్రియ బాగా జరుగుతుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. గ్రీన్ టీ. పొద్దున్నే తాగితే ఎంతో ఎనర్జిటి క్‌గా ఉంటుంది. ఆరోగ్యం కూడా బాగుంటుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులోని యాటీ ఆక్సిడెంట్స్ బ్లడ్ షుగర్ ప్రమాణాలను నియంత్రణలో ఉంచుతాయి. గ్రీన్ టీ జీవక్రియను మెరుగుపరుస్తుంది. శరీరంలోని విషపదార్థాల తొలగింపు ప్రక్రియకు ఇది తోడ్పడుతుంది. పెరుగులో ప్రొటీన్లు అధికం. అలాగే రోగనిరోధక శక్తి పెంపుదలలో ఇది కీలకంగా వ్యవహరిస్తుంది. అంతేకాదు ఇందులో విటమిన్–డి పుష్కలంగా ఉంటుంది. ప్రొబయాటిక్ గుణాలున్న పెరుగు జలుబును నియంత్రించడంలో సహాయపడుతుంది. బాదం, పల్లీలు, ఖర్జూరాలు, నువ్వులు, పొద్దుతిరుగుడు గింజలు, నేరేడు పండ్లలో జింక్, మెగ్నీషియం, ఒమేగా–3, ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. పసుపు, వేపాకులు, వెల్లుల్లి, పాలకూర, అల్లం, బ్రొకోలి, క్యారెట్, ఓట్‌మీల్, తేనె వంటివి ఆహారంలో చేర్చుకుంటే రోగనిరోధక శ క్తిని పెంచుకోవచ్చు.

## ఆరోగ్యమైన కళ్ల కోసం...



కంటి చూపు ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. కళ్ల ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన విటమిన్లు వేటిల్లో బాగా ఉంటాయంటే...ఆహారంలో యాంటీ ఆక్సిడెంట్లు ఉండేలా చూసుకోవాలి. విటమిన్ ఎ ఉండే పదార్థాలు తీసుకోవాలి. గుడ్డులోని పచ్చసొన, క్యారెట్, మొక్కజొన్న, ఆకుకూరలు బాగా తీసుకోవాలి.కంటి రెటీనా ఆరోగ్యంగా ఉండాలంటే హెల్దీ ఫ్యాట్స్ అంటే ఒమేగా 3 కొవ్వు పదార్థాలు తీసుకోవాలి. అలాగే రెండు మూడు రకాల వంట నూనెలు వాడడం, వాల్‌నట్స్, అవిసెలు, దోసగింజలు, సన్‌ఫ్లవర్ గింజలు వంటివి తినాలి. మాంసాహారులైతే పచ్చసొన, చేపలు తింటే మంచిది. ముఖ్యంగా పిల్లలు తినే ఆహారంలో ఇవన్నీ ఉండేట్టు చూస్తే కంటిసమస్యలు తలెత్తవు. ఫ్రూట్స్, నట్స్, పొట్టు ధాన్యాలు, తృణధాన్యాలు పిల్లలకు బాగా పెట్టాలి. వీటి వల్ల మైక్రో న్యూట్రియంట్లు వారికి అందుతాయి. చాలామంది మధుమేహం, బీపీ వంటి లైఫ్‌స్టైల్ జబ్బుల బారిన పడుతున్నారు. వీటి వల్ల కళ్లల్లో బ్లాక్స్ ఏర్పడటం, రక్తప్రసరణ తక్కువ కావడం వంటి సమస్యలు తలెత్తుతాయి. దాంతో త్వరగా కాటరాక్ట్స్, గ్లొకొమా లాంటివి వస్తాయి. అందుకే బ్లడ్‌షుగర్, బ్లడ్ ప్రెషర్లను నియంత్రణలో పెట్టుకోవాలి. ఇలా చేయడం వల్ల కంటి సమస్యలను నియంత్రించవచ్చు. అందుకే తగిన మోతాదులో పళ్లు, కూరగాయలు, పాలు, ప్రొటీన్లు బాగా తీసుకోవాలి. జింక్ ఎక్కువ ఉన్న ఆహారపదార్థాలు అంటే తెల్లసొన, గ్రీన్ వెజిటబుల్స్ వాడాలి. వీటితోపాటు సరైన వ్యాయామం ఉండాలి. అదేపనిగా స్మార్ట్‌ఫోన్‌ను, కంప్యూటర్‌ను చూడొద్దు. గంటకు ఒకసారి కొంత గ్యాప్ ఇస్తుండాలి. రెగ్యులర్‌గా కంటి చెకప్ చేయించుకోవాలి.

ఆ.వెలి.

తెలుగుబిడ్డ కదనదీక్షతో స్థిరుడౌచు  
అసువు బాసి కల్నలమరుడయ్యె  
అంజలించె దేశ మశ్రు  
తప్తయగుచు  
తెలిసి మెలగుమయ్య!  
తెలుగువాడ!





– మల్లాది సోమేశ్వర శర్మ,  
9603995769

మనిషిది చాలా చిత్రమైన స్వభావము. ఇసుకలో సౌధం చూస్తాడు.రాయిలో శిల్పం చూస్తాడు.లోహంలో ఆభరణం చూస్తాడు.ఆకులో ఔషదం చూస్తాడు.అద్దంలో అందం చూస్తాడు. వ్యసనంలో ఆనందం చూస్తాడు.కానీ...ఇంకో మనిషిలో మాత్రం మనిషి ని చూడలేడు...!!!లి మతమంటాడు, కులమంటాడు, డబ్బంటాడు, రంగంటాడు, జాతంటాడు. తెలివంటాడు... ఎందుకో వాడి బుద్ధికన్ని కొలతలు,ఎందుకో వాడి మనసుకన్నిలి లిముడతలు,ఇద్దరి కలయికతో చీకట్లో ప్రాణం పోసుకుంటాడు... నలుగురు మోసుకెళ్ళి చితి పెడితే మాయమౌతాడు...?



– నగేష్ వర్మ విశాఖపట్నం



# తిరుపతి, నెల్లూరు, కర్నూలు, కడప




## హిందూ దేవాలయాలకు, ఆస్తులకు రక్షణ కరువు

### బిజెపి రాష్ట్ర రైతు నాయకులు వై.వి.సుబ్బారావు



**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 18 :** అంతర్వేది ఆలయం రథం దగ్ధం సంఘటన నేపథ్యంలో హిందువుల పైన, బీజేపీ నాయకుల పైన అక్రమంగా బనాయించిన కేసులను బేషరతుగా ఎలాంటి షరతులు లేకుండా ఎత్తివేయాలని, వరుసగా హిందూ దేవాలయాలు పై జరుగుతున్న దాడుల పై సమగ్ర విచారణ జరిపించాలని చలో అమలాపురం ధర్నా కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు శ్రీ సోము వీర్రాజు గారు పిలుపు మేరకు అమలాపురం బయల్దేరిన బిజెపి నాయకులను కార్యకర్తలను అరెస్టు చేయటం అత్యంత దుర్మార్గపు చర్య అని బిజెపి రాష్ట్ర రైతు నాయకులు వై వి సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని దేవాలయాలలో ఇలాంటి దుర్ఘటనలు, సంఘటనలు చోరీలు జరుగుతున్నాయని, ఇంత జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీన వైఖరితో ఉందని, ఇప్పటికైనా ఈ ఉదాసీన వైఖరినీ ప్రక్కన పెట్టి దుండగులను ఒక్కరినైనా అరెస్టు చేశారా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. నేరం చేసిన దుండగులను, నేరస్థులను పక్కనపెట్టి, హిందువులను బిజెపి నాయకులు, కార్యకర్తలను అన్యాయంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. సుమారు 37 మందిని ఈ సందర్భంగా అరెస్టు చేయడం జరిగిందని, ఇప్పటికైనా ప్రభుత్వం వీరిపై బేషరతుగా ఎలాంటి షరతులు లేకుండా కేసులు లేకుండా వదిలి పెట్టాలన్నారు. ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని తెలియజేశారు హిందూ దేవాలయాలకు దేవాలయ ఆస్తులకు హిందు సోదర సోదరీమణులకు రక్షణ కరువైందని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు ఒకపక్క దేవాలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, ఈ భూములు అన్యమతస్తుల చేతుల్లోకి వెళ్తున్నాయని, ఈ స్థలాలలో చర్చిలు మసీదులు ఇలా ఒకటేమిటి దారుణమైన ఎన్నో పనులు జరుగుతున్నాయని ఆవేదన చెందారు. ఇప్పటికైనా హిందూ దేవాలయాలను రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న దేవాదాయ శాఖ నుండి పూర్తిగా తప్పించి వీటి పర్యవేక్షణ బాధ్యతలను ఆయా మత పీఠాధిపతులకు, పెద్దలకు అప్ప చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని గుర్తు చేస్తూ డిమాండ్ చేశారు. హిందూ భక్తుల కానుకలతో వారు కట్టే పన్నులతో వచ్చే ఆదాయాన్ని అన్యమత ప్రచారం కొరకు అన్ని మత అభివృద్ధి కొరకు ఉపయోగిస్తున్నారని, ఇలాంటి చర్యలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలానే హిందూ దేవాలయాలలో పని చేస్తున్నటువంటి అన్యమత మతస్తులను ఉద్యోగం నుండి పూర్తిగా తొలగించి హిందూ దేవాలయాలలో హిందువులు మాత్రమే పని చేసే విధంగా చట్టాన్ని తీసుకురావాలని వైవి సుబ్బారావు ప్రభుత్వాన్ని కోరారు.

## గ్రామ వార్డు సచివాలయ పరీక్షల విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలి

### సబ్ కలెక్టర్ పృధ్వి తేజ్



**కడప, వార్తావళి, సెప్టెంబర్ 18 :** కడప డివిజన్ పరిధిలో జరిగే గ్రామ వార్డు సచివాలయ పరీక్షలు 2020 విధులను చిత్తశుద్ధితో నిర్వహించి పరీక్షలను విజయవంతం చేయాలని కడప సబ్ కలెక్టర్ పృధ్వి తేజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 20 నుంచి 26 వరకు జరుగుతున్న గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది పరీక్షలు-2020 విధుల నిర్వహణ, పరీక్షలకు సంబంధించిన అంశాలపై శుక్రవారం స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ సమావేశ హాలులో సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై సూచనలు జారీ చేశారు. ఇందులో భాగంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ విధులలో నియమించిన అధికారులందరూ పరీక్ష జరిగే రోజు ఉదయం ఆరు గంటలకు తప్పక హాజరు కావాలని సూచించారు. కోవిద్ ఉన్నందున... మార్గదర్శకాల మేరకు శానిటైజర్లు, మాస్కులు, గ్లౌజులు, పిపిఈ కిట్లు, థర్మల్ స్క్రీనింగ్ ఏర్పాటు చేసుకొని ఇందుకు సంబంధించిన నియమ నిబంధనలను తప్పక పాటించవలెనని సూచించారు. అప్పగించిన విధులను, పనులను జాగ్రత్తగా పూర్తి చేసుకొని సచివాలయ పరీక్షలను సమర్ధవంతముగా నిర్వహించి విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో కడప, సికె దిన్నె తాసిల్దార్ లు శివరామిరెడ్డి, మహేశ్వరరెడ్డి, ఎంఈఓ నారాయణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హోదా కోసం పోరాడారా..?

### వైసీపీ ఎంపీలపై కేశినేని నాని ఫైర్..



ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై టీడీపీ ఎంపీ కేశినేని నాని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అమరావతి భూ అక్రమాలపై సీబీఐ దర్యాప్తు జరపాలని నిన్న ఢిల్లీలో ఆ పార్టీ ఎంపీలు ధర్నా చేసిన సంగతి తెలిసిందే. దీనిపై కేశినేని ప్రశ్నలు సంధించారు. రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ దర్యాప్తు కోరితే కేంద్రం ఆమోదిస్తుందని.. అలాంటప్పుడు ఎంపీలు ధర్నాలు చేయడం ఎందుకుని మండిపడ్డారు. ఈ విషయం సీఎం జగన్‌కు తెలియదా అని ప్రశ్నించారు. సీబీఐ విచారణ కోసం ఆందోళన చేసిన ఎంపీలు.. ప్రత్యేక హోదా అంశాన్ని ఎందుకు ప్రస్తావించడం లేదన్నారు. రాష్ట్రానికి హోదా కోసం ఎంపీలు ఎప్పుడు పోరాడుతారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి వైసీపీ ఎంపీలు పోరాడితే ప్రజలు హర్షిస్తారని తెలిపారు. కానీ సీబీఐ విచారణ కోసం డిమాండ్ చేయడం ఏంటీ అన్నారు. మరీ సీఎం జగన్‌పై ఉన్న సీబీఐ కేసులు త్వరగా విచారణ జరిగేలా ఎందుకు సహకరించడం లేదు అని కేశినేని నాని నిలదీశారు. రాజకీయ వార్తల కోసం టీడీపీ హయాంలో అమరావతిలో భూ కుంభకోణాలు జరిగాయని వైసీపీ నేతలు ఆరోపణలు చేస్తున్న సంగతి తెలిసిందే. సీబీఐ దర్యాప్తు జరపాలని వైసీపీ ఎంపీలు గురువారం పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం ధర్నా చేపట్టారు. ఈ విషయంలో కేంద్రం తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. దానిపై కేశినేని నాని అభ్యంతరం వ్యక్తం చేశారు. హోదా విషయాన్ని మరచి.. పార్లమెంట్ ఆవరణలో సీబీఐ విచారణ కోసం నిరసన చేయడం సరికాదన్నారు.

## మేకకు రూ.500 ఫైన్ వేసిన డిండి గ్రామ పంచాయితీ



మనుషులు తప్పులు చేయటం.. వారు చేసిన పనికి ఫైన్లు వేయటం తెలిసిందే. ఇటీవల కాలంలో పశువులు.. జంతువులకు ఫైన్లు వేస్తున్న వైనాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా ఇలాంటి ఉదంతమే ఒకటి నల్గొండ జిల్లాలో చోటు చేసుకుంది. మేకల గుంపులోని పది మేకలు.. కొన్ని మొక్కల ఆకుల్ని తినేశాయి. అంతే వాటిని అదుపులోకి తీసుకున్న అధికారులు.. వాటికి భారీ ఫైన్ వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇంతకూ అధికారులు అంతలా స్పందించటానికి కారణం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలు కావటమే. నల్గొండ జిల్లా డిండి గ్రామ పంచాయితీకి చెందన మేకలు కొన్ని హరితహారంలో భాగంగా నాటిన మొక్కల్ని తినేశాయి. దీంతో.. ఆ మేకల గుంపును అదుపులోకి తీసుకున్నారు. వాటిలో పది మేకలకు.. ఒక్కో మేకకు రూ.500 చొప్పున జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మొక్కలకు నష్టం వాటిల్లేలా చేసినందుకు మేకలకు ఫైన్ వేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఫైన్ మొత్తాన్ని చెల్లించకపోవటంతో.. వాటిని డిండి పంచాయితీ కార్యాలయం ఆవరణలో ఉంచేశారు. మొక్కల్లో హరితహారం మొక్కలన్న విషయం మేకలకు కాని.. వాటిని పెంచే యజమానులకు తెలిసేదెలా? అన్న క్వశ్చన్ కొందరి నోటి నుంచి వినిపిస్తోంది.

## విశాఖ గజగజ.. వణికిస్తున్న వింతరోగం.. ఐదుగురు మృతి



ఇప్పటికే కరోనా మహమ్మారితో ఓ పక్క జనాలు ఉక్కిరిబిక్కిరవుతుంటే.. ఏపీలోని విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో మరో వింతరోగం దాపురించింది. ఈ అంతుచిక్కని రోగానికి ఐదుగురు బలయ్యారు. వెంబడే అప్రమత్తమైన వైద్యశాఖ వివరాలు సేకరించింది. విశాఖ ఏజెన్సీ అనంతగిరి మండలంలోని రొంపల్లి పంచాయితీ కరకవలస చినరాభ గ్రామాల్లో గత మూడువారాల్లో ఐదుగురు గిరిజనులు ఈ మాయదారి రోగానికి బలయ్యారు. కొన్నిరోజుల వ్యవధిలోనే జ్వరం కడుపునొప్పి కాళ్లు చేతులువిపరీతంగా వాపులు వచ్చి చనిపోయారని స్థానికులు చెబుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఐదుగురు చనిపోవడంతో వెంబడే రంగంలోకి దిగిన ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణి అధికారులతో మాట్లాడారు. విశాఖ డీఎం హెచ్వో వైద్యసిబ్బందితో కలిసి వ్యాధి సోకిన గ్రామాలను పరిశీలించి పరిశీలించారు. అనంతరం ఆయా గ్రామాల్లో అనారోగ్యం బారిన పడిన మొత్తం 18 మంది కరోనా పరీక్షలు నిర్వహించగా వారికి నెగిటివ్గా నిర్ధారణ అయ్యింది. కాగా గిరిజనులు చాలా కాలం పాటు నిలువ ఉంచి మాంసాన్ని తినడం వల్లే అనారోగ్యం బారిన పడిఉంటారని వైద్య అధికారులు ప్రాథమికంగా తేల్చారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరుగవలసి ఉంది. కాగా మరోవైపు ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు వైద్యసదుపాయం అందుబాటులో లేదు. వారికి ఏమన్నా అనారోగ్యం కలిగితే భీమవరం హెల్త్సెంటర్కు వెళ్లాల్సి ఉన్నది. అందుకోసం 20 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుంది. అందువల్ల ప్రభుత్వం స్పందించి తమ గ్రామాల్లో హెల్త్క్యాంపులు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## 1,658 మంది ఖైదీలకు కరోనా



**కడప, వార్తావళి, సెప్టెంబర్ 18 :** రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 1,658 మంది ఖైదీలకు కరోనా సోకింది. వీరిలో ఒకరు వైరస్‌తో మృతి చెందారు. కడప సెంట్రల్ జైల్లో అత్యధికంగా 360 మంది ఖైదీలకు కరోనా సోకింది. వారిలో 349 మంది కోలుకున్నారు. ఇక రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో 383 మంది, నెల్లూరు సెంట్రల్ జైల్లో 72 మంది ఖైదీలకు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. జిల్లా, సబ్ జైళ్లలో కోవిడ్ బారిన పడిన వారిలో ఎక్కువ మంది రిమాండు ఖైదీలు ఉన్నారు. ప్రస్తుతం అన్ని జైళ్లో 250 యాక్టివ్ కేసులు ఉన్నాయి.

## గురజాడ జయంతి నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

### జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 18 :** మహాకవి గురజాడ అప్పారావు జయంతిని ఈనెల 21న ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు ఆదేశించారు. గురజాడ జయంతి నిర్వహణపై సంబంధిత అధికారులతో తన ఛాంబర్‌లో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఆయా శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ గణపతిరావు మాట్లాడుతూ ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా సాంప్రదాయాలకు అనుగుణంగా గురజాడ జయంతిని నిర్వహించాలని కోరారు. ఉదయం 9 గంటలకు గురజాడ స్వగృహంలో మహాకవి చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం, ఆయన వాడిన వస్తువులతో ఊరేగింపుగా నేరుగా సత్యాలాడ్జి సమీపంలోని గురజాడ విగ్రహానికి చేరుకోవాలన్నారు. అక్కడ అతిధులంతా విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, తమ సందేశాలను ఇస్తారని చెప్పారు. అనంతరం అదే ప్రదేశంలో గురజాడ దేశభక్తి గేయాలను, మహారాజా ప్రభుత్వ సంగీత కళాశాల విద్యార్థులు ఆలపిస్తారని తెలిపారు. గురజాడ సాహిత్యంపై ఆరోజు సాయంత్రం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ప్రపంచస్థాయి సదస్సు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. కోవిడ్ కారణంగా ఈ సారి విద్యార్థులతో ర్యాలీని నిర్వహించడం లేదని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి పిఎన్వి లక్ష్మీనారాయణ, సెట్విజ్ సిఇఓ నాగేశ్వరరావు, జిల్లా క్రీడాధికారి ఎస్.వెంకటేశ్వరరావు, కలెక్టరేట్ ఎఓ దేవ్ ప్రసాద్, గురజాడ కుటుంబ సభ్యురాలు ఇందిర, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ట్రంప్ నోటి దురద.. మరోసారి చిక్కుల్లో ఇరుక్కుని..



అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ డోనాల్డ్ ట్రంప్ వార్తల్లో వ్యక్తిగా నిలుస్తున్నాడు. అతడి కారణంగా గతంలో లైంగిక వేధింపులకు గురైన వారు వరుసగా బైట కొచ్చి ఆరోపణలు చేస్తున్నారు. అలాగే అతడంటే పడని వారు శత విధాలుగా ట్రంప్ ని ఇరుకున పెట్టేందుకు తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. ట్రంప్ మొదటి నుంచి కరోనా విషయంలో విమర్శలు ఎదుర్కొంటూనే ఉన్నాడు. వ్యాధి నిరోధంలో సరైన చర్యలు చేపట్టలేదని.. అసలు అధ్యక్షుడే మాస్కు ధరించడని.. ఇక జనాన్ని మాస్కు పెట్టుకోవాలని ఎలా సూచిస్తాడని మొదటి నుంచి విమర్శలు వస్తున్నాయి. ఎన్ని విమర్శలు వచ్చినా ట్రంపు మాత్రం కరోనా కట్టడి విషయంలో అంత శ్రద్ధ చూపలేదని ఆరోపణలు ఉన్నాయి. కనీసం మాస్కు ధరించేందుకు కూడా ట్రంప్ ఇష్టపడేవాడు కాదు. ప్రస్తుతం కరోనా విషయంలో ట్రంప్ వైఖరిపై సోషల్ మీడియాలో ఓ వీడియో చక్కర్లు కొడుతోంది. ఈ వీడియోలో వైస్ ప్రెసిడెంట్ మైక్ పెన్స్ కు సహాయకురాలిగా ఉన్న ఒలీవియా ట్రాయ్ ట్రంప్ పై విమర్శలు చేశారు. ఈమె వైట్ హౌస్ కరోనా వైరస్ టాస్క్ ఫోర్స్ నిర్వాహకురాలిగా పని చేశారు. ఈ వీడియోలో ట్రాయ్ మాట్లాడుతూ ' ట్రంప్ తన గురించి కాకుండా ఇతరుల గురించి ఆలోచించడని కరోనా వైరస్ ని ట్రంప్ అసలు సీరియస్ గా తీసుకోలేదని అందువల్లే వ్యాధి తీవ్రతను మరణాల సంఖ్యను తగ్గించే లేక పోయాడని ఆమె ఆరోపించింది. పైగా కరోనా నాకు ఎంతో మేలు చేసిందని.. అసహ్యమైన వారితో కరచాలనం చేయాల్సిన అవసరం లేకుండా పోయిందని ట్రంప్ వ్యాఖ్యానించినట్లు చెప్పింది. ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడడంతో అదే అసహ్యమైన జనాలతో ట్రంప్ తిరుగుతున్నాడని ర్యాలీల్లో పాల్గొంటున్నారని .. ఆయనను ఎవరూ నమ్మవద్దన్నారు. అతడి నిజస్వరూపం తెలుసుకొని ఓటు వేయవద్దని జో బైడెన్ ను గెలిపించు కోవాలని' ట్రాయ్ కోరారు. అయితే ట్రాయ్ చేసిన తీవ్ర ఆరోపణలను ట్రంప్ కొట్టిపారేశారు. ఆమె వైట్ హౌస్ లో పనిచేస్తూ వెళ్లిపోయేటప్పుడు తన పాలనను ఎంతో ప్రశంసించిందని.. కరోనా వైరస్ టాస్క్ ఫోర్స్ లో పనిచేయడం ఎంతో గౌరవమని తనకి అందజేసిన లేఖలో ట్రాయ్ పేర్కొన్నట్లు ట్రంప్ వివరించారు. కాగా ట్రంప్ ప్రకటించినట్టు ఇందులో ట్రాయ్ ట్రంప్ ని పెన్స్ ని ప్రశంసించిన ట్లు ఎక్కడా లేదు.

## 19 నుంచి ఇంద్రకీలాద్రిపై పూజలు



**తిరుపతి, వార్తావళి, సెప్టెంబర్ 18 :** నేటి నుంచి ఇంద్రకీలాద్రిపై పూజలు భక్తులకు అనుమతి ఇవ్వనున్నారు. పల్లకి సేవ, పంచ హారతులు, దర్బార్ సేవ లో భక్తులను అనుమతించాలని దుర్గగుడి అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అలానే ఈరోజు నుంచి ఆన్ లైన్ లో పూజల టిక్కెట్లను కూడ దుర్గగుడి అధికారులు విడుదల చేయనున్నారు. అలానే నేటి నుండి కృష్ణా నదిలో క్రిష్ణమ్మ నదీ హారతులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈరోజు సాయంత్రం 6.30 నిముషాలకు దుర్గాఘాట్ లో క్రిష్ణమ్మ నదీ హారతులకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే కోవిడ్ దృష్ట్యా పరిమిత సంఖ్యలోనే భక్తులకు అనుమతి ఇస్తున్నారు. లాక్ డౌన్ ఆరు నెలల తర్వాత క్రిష్ణమ్మ నదీ హారతులను దుర్గగుడి అధికారులు ప్రారంభిస్తున్నారు.

## పౌష్టిక ఆహారం పంపిణీ



**ఉదయగిరి, సెప్టెంబర్ 18 వార్తావళి:** వై. ఎస్. ఆర్. సంపూర్ణ పోషణ అభియాన్ లో భాగంగా ప్రభుత్వం అంగన్వాడీ ల ద్వారా అందిస్తున్న పౌష్ఠిక ఆహారాన్ని స్థానిక కొల్లవీధి అంగన్వాడీ కేంద్రం లో కార్యకర్త ఎల్. ప్రమీల శుక్రవారం లబ్ధిదారులకు అందచేశారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ బాలింతలు, గర్భవతులకు రాగి పిండి, సజ్జ పిండి,కిలో అటుకులు, బెల్లం, చికిలి, ఖర్జురమ్ పాకెట్లు అందచేశారు. సెంటర్ పరిధిలో ఉన్న లబ్ధిదారులు కేంద్రం అందించే సేవలు వినియోగించుకోవాలని కోరారు. సూపర్ వైజర్ కృష్ణవేణి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో బిట్ 3ఎం. ఎస్. కే. మెహెరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు తిరుమల కొండ ముస్తాబు



**తిరుపతి, వార్తావళి, సెప్టెంబర్ 18 :** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తిరుమల కొండను ముస్తాబు చేస్తున్నారు. ఏడుకొండలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రధాన గోపురంతోపాటు ఇతర ఆలయాలకు మెరుగులు దిద్దారు. మాడవీధులలో శోభాయమానంగా రంగవల్లులు వేయించారు. టీటీడీ గార్డెనింగ్ విభాగం ఆధ్వర్యంలో వివిధ పుష్పాలతో ఆలయ ప్రాకారాలను అలంకరిస్తున్నారు. విద్యుద్దీపాల వెలుగులో తిరుగిరి కాంతులు విరజిమ్మేలా ఏర్పాట్లు చేశారు. ఘాట్‌రోడ్‌కు మరమ్మతులు చేసి పిట్టగోడలకు రంగులు వేస్తున్నారు. మరోవైపు, తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వై వి సుబ్బారెడ్డి కలిశారు. ముఖ్యమంత్రికి ప్రసాదాలు అందజేసి, శ్రీవారి బ్రహ్మోత్సవాలకు హాజరై సంప్రదాయం ప్రకారం స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించాల్సిందిగా సీఎంను ఆహ్వానించారు. టీటీడీ ఛైర్మన్ వెంట కార్యనిర్వాహక అధికారి(ఈవో) అనిల్ కుమార్ సింఘాల్, అడిషనల్ ఈవో ఏవీ ధర్మారెడ్డి కూడా ఉన్నారు.

## న్యాయవ్యవస్థలో సంస్కరణలకు విశాలవేదిక జనచైతన్య వేదిక కృషి

**గుంటూరు, వార్తావళి, సెప్టెంబర్ 18 :** న్యాయవ్యవస్థలో లొసుగుల కారణంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడనుంద ని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయకోవిదులు, విద్యావేత్తలు, సీనియర్ జర్నలిస్టులు, మాజీ ప్రభుత్వ అధికారులతో దేశవ్యాప్తంగా న్యాయవ్యవస్థలో సంస్కరణల కోసం విశాలవేదికను రూపొందించేందుకు జనచైతన్య వేదిక కృషి చేస్తుందన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో న్యాయవ్య వస్థ లోపాలను ఎత్తిచూపారు. ఇండియన్ జుడిషియల్ సర్వీస్ ద్వారానే న్యాయమూర్తుల ఎంపిక జరగాలని లక్ష్మణరెడ్డి డిమాండ్ చేశారు. ప్రాక్టీస్ లేనివారిని రాజకీయ పలుకుబడితో జడ్జిలుగా నియమించే వ్యవస్థను మార్చి..ప్రతిభ ఆధారంగా ఎంపికజేయాలని కోరారు. విలేజి రెవెన్యూ అధికారిని సైతం స్వగ్రామంలో నియమించరని..అలాంటిది హైకోర్టు న్యాయమూర్తులుగా అదే హైకోర్టులో న్యాయవాదిగా పనిచేసిన వారిని నియమించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రశ్నించేతత్వాన్ని పెంచాలని.. భావప్రకటనాస్వేచ్ఛను హరించరాదని ఆకాంక్షించారు. ఏపీలో మాజీ అడ్వకేట్ జనరల్‌తో పాటు సుప్రీంకోర్టు జడ్జి బంధువుల అక్రమాలపై విచారణ జరగాలని జనచైతన్య వేదిక డిమాండ్ గా తెలియజేశారు. అక్రమాల కేసుల్లో ఎఫ్ఐఆర్ వివరాలను సైతం పత్రికలు ప్రచురించరాదని ఏపీ హైకోర్టు తీర్పునివ్వడంపై పలు సందేహాలకు తావిస్తుందని తెలిపారు. ఇది పౌరుల సమాచార హక్కును కాలరాయడమేనని.. రాజ్యాంగ వ్యవస్థకు భిన్నంగా ఉందని పేర్కొన్నారు. సహజ న్యాయసూత్రాలకు భంగం కలిగిస్తున్న ఇలాంటి తీర్పులపై పునఃసమీక్షించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. ప్రజాస్వామ్యం అపహాస్యమవుతున్న నేపథ్యంలో దేశ న్యాయవ్యవస్థలో సంస్కరణల కోసం జనచైతన్య వేదిక డిమాండ్ చేస్తూ మేధావుల విశాల వేదిక రూపకల్పనకు కృషిచేస్తున్నట్లు లక్ష్మణరెడ్డి పేర్కొన్నారు.




## ఇంటి పన్ను బిల్లులు మిస్సింగ్‌పై పంచాయతీ కార్యదర్శి చర్యలు

### ఆరుగురు పంచాయతీ సిబ్బందికి మెమో

**మాడుగుల, వార్తవళి సెప్టెంబరు 18 :** వసూలు చేసిన ఇంటి పన్ను నగదు, దానికి సంబంధించి బిళ్ళులు ( రసీదు ) మిస్సింగ్‌పై సంబంధించి ఆరుగురు పంచాయతీ సిబ్బం దిపై చర్యలు తీసుకొని మెమోలు జారీ చెయ్య డం జరిగిందని స్థానిక పంచాయతీ కార్యదర్శి సీహెచ్ఆర్ఎం సత్యన్నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ, పంచాయితీ సిబ్బంది వసూలు చేసిన ఇంటి పన్ను నగదు దుర్వినియోగం చేశారనే విషయాన్ని, సాదారణ తనిఖీల్లో గుర్తించిన ఉన్నతాధికారులు దానికి సంబవ ధించి బిళ్ళులతో వివరణ ఇవ్వాలని గతంలో తమకు మెమో జారీ చేసారని సత్యన్నారాయణ తెలిపారు. అయితే ఈ విషయమై 2015-16 ఆర్థిక సంవత్సరం నుండి 2019-20 ఆర్థిక సంవత్సరం వరకు వసూలైన 22 లక్షల 58 వేల 486 రూపాయలలో మిస్సింగ్ అయిన బిల్స్ (రసీదు)లను తమకు మూడు రోజుల్లో పొందు పరచాలని ఆరుగురు సిబ్బందికి మెమో జరీ చెశామని ఆయన తెలిపారు. గతంలో నోటిమాటలతో పాటు లిఖిత పూర్వ కంగా సిబ్బందికి వివరణ అడగిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు. కాగా మరో మారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్నామని అన్నారు. అయితే జారీ చేసిన మెమోలో మూడు రోజుల్లో సరైన సమాధానం సిబ్బంది నుంచి రాకపోతే, ఉన్న తాధికారులకు రిపోర్టు చేయడం జరుగుతుం దన్నారు. గతంలో ఇక్కడ పని చేసి, చేస్తున్న వై.రాజశేఖర్, ఎన్.లక్ష్మి, వి.వరహాలబాబు, వి.రమణబాబు, కె.ఆనంద్, ఎస్.రామలక్ష్మి లకు మెమోలు జారీ చేసి సంబంధిత కాపీలను సమాచార నిమిత్తం నర్సీపట్నం డిఎల్‌పిఓ, మాడుగుల ఎండివో, ఈవోపిఆర్‌డిలకు సమర్పించడం జరిగిందని సచివాలయ కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు.

## ప్రభుత్వ పథకాలు పక్కదారి పట్టించిన వారిపై చర్యలు తప్పవు

### పంచాయతీ కార్యదర్శి సత్యన్నారాయణ

**మాడుగుల, వార్తవళి సెప్టెంబరు 18 :** అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను అధికారులను బురిడి కొట్టించి, ఆ పథకాలను కాజేసిన వారిపై పిర్యాదులు వస్తున్నాయని, దానిపై చర్యలు తీసుకొనే విధంగా ప్రణాళిక సిద్దం చేస్తున్నామని స్థానిక పంచాయతీ కార్యదర్శి సీహెచ్ఆర్ఎం సత్యన్నారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పేదలకోసం ప్రభుత్వం ఎంతో పత్రిష్టాత్మకంగా అందించే పథకాలు పేద ప్రజలు పొందేందుకు నానా అవస్థలు పడుతున్న పరిస్థితుల్లో కొంతమంది తన స్వార్థంతో, పథకానికి అవసరమైన విధంగా అప్పటికప్పుడుతగిన డమ్మీ ఆధారాలు రూపొందించి పథకాలు వర్తింపజేసుకుంటున్నారని, అలాంటి వారిపై చర్యలెందుకు తీసుకోరని వస్తున్న పిర్యాదులపై చర్యలు తీసుకొని ప్రభుత్వం అంధించే ప్రతీ పథకం ఎవరెవరికీ అందింది అన్న దానిపై వలంటీర్లతో సర్వే చేయించడం జరుగుతుందని అనంతరం ఉన్నతాధికారుల దృష్టిలో పెట్టడం జరుగుతుందని తెలిపారు, పథకాలను పొందే విధంగా ప్రభుత్వాన్ని, అధికారులను పక్కదారి పట్టించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఏయూకు ప్రతిష్టాత్మక ఐపిఆర్ చెయిర్ మంజూరు

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 18:** ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ప్రతిష్టాత్మకమైన మేధోహక్కుల పరిరక్షణ చెయిర్(ఐపిఆర్ చెయిర్) మంజూరయినట్లు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలు, అతర్జాతీయ వాణిజ్య (డిపిఐఐటి) మంత్రిత్వ శాఖ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులను ఏయూకు పంపింది. ఏడేళ్ల కాల పరిమితితో ఇది ఏయూలో ఏర్పాటు అవుతోంది. ఇప్పటి వరకు ఐపిఆర్ చెయిర్‌ను జాతీయ సాంకేతిక విద్యా సంస్థలు(ఐఐటి), ఐఐఎంలు కలిగి ఉన్నాయి. రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ కేంద్రం ఏయూకు మంజూరైంది. కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలు, అంతర్జాతీయ వాణిజ్య మంత్రిత్వ శాఖ హొలిస్టిక్ ఎడ్యుకేషన్ అండ్ అకడమియా(ఎస్‌పిఆర్‌ఐహెచ్‌ఏ) పథకంలో భాగంగా ఏయూకు ఐపిఆర్ చెయిర్‌ను మంజూరు చేసింది. దీనికి అవసరమైన నిధులను సైతం కేంద్ర ప్రభుత్వం మంత్రిత్వ శాఖ అందిస్తుంది. ఈ కేంద్రంలో ఒక ఆచార్యునితో పాటు ఇద్దరు రీసెర్చ్ అసిస్టెంట్లు, ఒక రీసెర్చ్ స్కాలర్‌ను నియమించుకునే అవకాశం కలుగుతుంది. మేధోహక్కుల పరిరక్షణ, ఆవిష్కరణలు, పేటెంట్‌లు పొందడం వంటి అంశాలపై ఈ కేంద్రం పనిచేస్తుందన్నారు.

## డిసెంబరు 20న ఏపి సెట్ ప్రవేశ పరీక్ష



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 18:** రాష్ట్రస్థాయి అర్హత పరీక్ష (ఏపిసెట్) పరీక్షను డిసెంబరు 20వ తేదీన నిర్వహించనున్నట్లు మెంబర్ సెక్రటరీ ఆచార్య కె.శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబరు 5వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. రూ వెయ్యి అపరాధ రుసుముతో అక్టోబరు 12 వరకు, రూ 2 వేలు అపరాధ రుసుముతో అక్టోబరు 21వ తేదీ వరకు, రూ 5 వేలు అపరాధ రుసుముతో నవంబరు 11వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. డిసెంబరు 12వ తేదీ నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. పూర్తి సమాచారం ఏపిసెట్ వెబ్‌సైట్ www.apset.net.in నుంచి పొందవచ్చునన్నారు. విద్యార్థులు సత్వరం దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఎయిరిండియా అప్పులు తగ్గింపు?



**ఢిల్లీ:** నష్టాల్లో కూరుకుపోయిన ప్రభుత్వ రంగ విమానయాన సంస్థ ఎయిరిండియా కొనుగోలుకు ఇతర సంస్థలు ఆసక్తి చూపేలా కేంద్రం మరో ఆలోచన చేస్తోంది. సంస్థకు ఉన్న అప్పుల భారం తగ్గించాలని యోచిస్తోంది. దీంతో పాటు పెట్టుబడుల ఉపసంహరణకు సంబంధించిన గడువునూ మరికొంతకాలం పాటు పొడిగించాలని భావిస్తోంది. 2019 మార్చి 31 నాటికి ఎయిరిండియాకు రూ.58,255 కోట్ల మేర అప్పులు ఉన్నాయి. దీంతో అదే ఏడాది రూ.29,464 కోట్ల మేర సంస్థ అప్పులను.. ప్రభుత్వం యాజమాన్యంలో ఉన్న స్పెషల్ పర్పస్ వెహికల్ ఎయిరిండియా అస్సెట్ హోల్డింగ్ కంపెనీ లిమిటెడ్‌కు బదిలీ చేసింది. కొవిడ్ నేపథ్యంలో ఏర్పడిన ప్రస్తుత ఆర్థిక స్థితిలో సంస్థను కొనుగోలు చేసేలా ఆకర్షించేందుకు అప్పుల భారం తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది అని ఓ అధికారి వెల్లడించారు. అలాగే బిడ్డింగ్ ప్రక్రియకు బిడ్డర్లకు మరింత సమయం ఇవ్వాలని భావిస్తోందని మరో అధికారి తెలిపారు. ఇప్పటికే కంపెనీ విక్రయానికి సంబంధించి నాలుగుసార్లు బిడ్డింగ్ ప్రక్రియ వాయిదా పడింది. ఈ ఏడాది జనవరి 27న పూర్తిస్థాయిలో ప్రారంభమైన అమ్మకం ప్రక్రియ వాయిదా పడుతూ.. తాజాగా అక్టోబర్ 30కి చేరింది. ప్రభుత్వం తీసుకుబోయే తాజా నిర్ణయంతో బిడ్డింగ్ ప్రక్రియ మరింత కాలం వాయిదా పడే సూచనలు కనిపిస్తున్నాయి. మరోవైపు కంపెనీ నష్టాలు అంతకంతకూ పెరుగుతున్నాయని పౌర విమానయాన శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పూరి తెలిపారు. గతేడాది తొలి త్రైమాసికంలో రూ.785 కోట్లుగా ఉన్న అప్పులు ఈ ఏడాది తొలి త్రైమాసికానికి రూ.2,570 కోట్లకు పెరిగినట్లు లోక్‌సభలో ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ సంవత్సరం వెయ్యి కోట్ల రూపాయలు కంపెనీకి రుణంగా అందజేసినట్లు తెలిపారు.

## రహదారుల దుస్థితి మీద అధికారులు దృష్టి సారించాలి

### బిఎస్‌పి అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ సూదికొండ మాణిక్యాలరావు డిమాండ్




**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 18 :** అనకాపల్లి పట్టణ మరియు మండలం పరిధి లోని పలు ప్రధాన రహదారులు పరిస్థితి అధ్వానంగా ఉంది రోడ్లు అంతా గుంతలు తో నిండిపోయి ఉన్నాయి వీటి వలన పాదచారులు ద్విచక్ర వాహనదారులు త్రివ ఇబ్బందులు ఎదురుకుంటున్నరు పలువురు ఆ గోతులు లో పడి ప్రమాదములకు గురి అవుతున్నారు గాయాల పాలు అవుతున్నారు రోడ్లు దుస్థితి మీద పార్టీలు ప్రజా సంఘాలు డిమాండ్ చేయడం తూ తూ మంత్రంగా పనులు చేయడం పరిపాటిగా మారింది కొద్ది రోజులు తరువాత మరల మాములుగా తయారు అవుతున్నయి దీని వలన ప్రజా ధనం వృధా అవుతున్నది కాని రోడ్లు బాగుపడడం లేదు ప్రజలు కు ఇబ్బందులు తప్పడం లేదు తాత్కాలిక మరమ్మత్తులు కాకుండా పూర్తి స్థాయిలో నిర్మాణం చేయాలి ప్రజల ఇబ్బందులు తొలగించలని బి ఎస్ పి పార్టీ డిమాండ్ చేస్తున్నది ప్రధాన రహదారుల దుస్థితి ఇలా ఉంటే ఇంక మాములు వీధి రోడ్లు దుస్థితి మరింత దారుణం గా ఉన్నాయి ఆర్ టి సి బస్టాండ్ నుండి పూడిమడక వెళ్లే రహదారి తహసీల్దార్ గారి కార్యాలయం ముందు రహదారి అదే విధంగా ఏ ఏం ఎ ఎల్ కాలేజీ ముందు రహదారి ఇలా అనేక రహదారులు గోతులు తో నిండి పోయిఉన్నాయి చిన్నపాటి వర్షాలకి సైతం చెరువుల్లా మారిపోతున్నయి కావున అధికా రులు ప్రజలు ఇబ్బందులు తొలగించెందుకు గాను రహదా రుల దుస్థితి మీద ద్రుష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నాము.

## కరోనాను జయించిన మిత్రునికి స్వాగతం పలికిన గ్రామస్తులు



**నెల్లూరు సెప్టెంబర్ 18 వార్తావళి :** నెల్లూరు జిల్లా సీతారామపురం గ్రామానికి చెందిన సయ్యద్ నాయబ్ రసూల్ అనే యువకుడికి పాజిటివ్ గా నమోదు కావడంతో ఆత్మకూరులోని ప్రభుత్వ వైద్యశాలలో క్వారంటైన్ లో ఉన్నాడు. తన ఫారం టైం టైం ముగించుకొని కరోనా ను జయించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తిరిగి సీతారామపురం చేరడంతో శుక్రవారం సాయంత్రం తన మిత్రులు గ్రామస్తులు తనని ఆహ్వానించారు. పూలు వెదజల్లి స్వాగతం పలుకుతూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధితుడు నాయుడు మాట్లాడుతూ నమోదు అయినప్పటికీ ఎలాంటి భయం చెందవలసిన అవసరంలేదని సాధారణ జలుబు జ్వరం ఎలాంటి లో కరోనా కూడా అలాంటి లేనని వైద్యశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు సంతృప్తిగా ఉన్నాయని డాక్టర్ల సేవలు మరింత ధైర్యాన్ని పెంచాయని ఆయన అన్నారు.

## అట్టడుగు వర్గాలను అభివృద్ధిలో మిళితం చేయాలి

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి




**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 18:** సమాజంలో అట్టడుగు వర్గాలను అభివృద్ధిలో మిళితం చేయడం వలన సమ్మిళిత ప్రగతి సాధ్యపడుతుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఏయూ సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఎక్స్‌క్ల్యూజన్ అండ్ ఇంక్లూజివ్ పాలసీ(సిఎస్ఎస్ఇఐపి) నిర్వహించిన 'సోషల్ ఎక్స్‌క్లూజన్ ఇన్ ఇండియా- రోడ్ మ్యాప్ ఫర్ సోషల్ ఇంక్లూజన్' వెబినార్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న పథకాలను పూర్తిస్థాయిలో క్షేత్ర స్థాయిలో అమలు చేయడం ద్వారా సామాజిక వేర్పాటును రూపుమాపడం సాధ్యపడుతుందన్నారు. తద్వారా పేదలు, అట్టడుగు వర్గాలు జీవనంలో మెరుగైన అభివృద్ధి సాకారం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఈ దిశగా ముందడుగు వేస్తోందన్నారు. దీనిలో భాగంగా పేదలకు ఉపయుక్తంగా జగనన్న అమ్మ ఒడి, ఫీజు రీయింబర్స్‌మెంట్, వైఎస్ఆర్ ఆసరా, చేయూత, జగనన్న వసతి దీవెన వంటి పథకాలను ఏర్పాటు చేసి విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. సామాజిక వేర్పాటు ప్రజల హక్కులను దూరం చేస్తోందదని జెఎన్‌యూ డిల్లీ ఆచార్యులు వై.చిన్నారావు అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఇటువంటి వేర్పాటులు, అణచివేతలు ఉన్నాయన్నారు. వీరిని సమాజంలో భాగం చేయడం ఎంతో ప్రధానమన్నారు. ఏయూ ఆంత్రపాలజీ విభాగం విశ్రాంత ఆచార్యులు డాక్టర్ వి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆదివాసీలు నేటికీ ప్రధాన జీవన స్రవంతికి దూరంగా జీవనం సాగిస్తున్నారన్నారు. కులాల వారీగా జనాభా గణన జరగాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కేంద్రం సంచాలకులు ఆచార్య పి.సుబ్బారావు తదితరులు ప్రసంగించారు. సదస్సులో 90 మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సింహాచలం భూముల విషయంపై సీబీఐ విచారణ చేయాలి

### టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కోట్ని బాలాజీ



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 18 :** రాష్ట్రంలో వివిధ హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర దేవాదాయ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావును వెంటనే భర్తరఫ్ చేయాలని టి ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కోట్ని బాలాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేల కోట్ల రూపాయల సింహాచలం దేవస్థానం ఆస్తులను కాజేయడానికే విజయసాయిరెడ్డి విశాఖలో మకాం వేశారని ఆరోపించారు. ఈ రోజు బౌలువాడ స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన్నపటి నుండి రాష్ట్రంలోని హిందు దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. అంతిర్వేది రథం దగ్ధం ఘటనపై సీబీఐ విచారణను ఆయన స్వాగతించారు.సింహాచలం దేవస్థానంలో అనధికార వ్యక్తులు రాజ్యమేలుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ అభ్యర్థి తోటాడ విజయ్ పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో దివ్యాంగులకు చేయూత



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 18 :** భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం పురోభివృద్ధి చెందుతుందని జిల్లా అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు. ఆయన నాయకత్వాన్ని ప్రపంచమంతా కొనియాడు తుందనారు. ప్రధానమంత్రి మోడీ జన్మదిన సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సప్తాహ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం నాలుగు రోడ్ల లో దివ్యాంగులకు సహాయం అందించారు. ట్రై సైకిల్ ,వీల్ చైర్, మాస్కులు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. బిజెపి నాయకులు ప్రధాన కార్యదర్శి డివీఎస్ వర్మ, జిల్లా కార్యదర్శి ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండబాబు మాస్టారు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి డాక్టర్ గల్లా రాజు, పట్టణ అధ్యక్షులు కర్రీ రామకృష్ణ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి భక్త సాయిరాం, మండల అధ్యక్షులు కసిరెడ్డి శ్రీను, నాగేశ్వరరావు, వుడా రమేష్, అలమండ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## రిజిస్టర్ ఆఫీస్ నిర్మాణం చేపట్టండి



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 18 :** అనకాపల్లిలో అసాంఘిక కార్యకలాపాలకు నిలయమైన ,కోట్ల రూపాయల ఆస్తి అయిన పాత రిజిస్టర్ ఆఫీస్ ను సందర్శించి, అనంతరం అనకాపల్లి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సీతారామా రావు గారిని కలిసి ,రిజిస్టర్ ఆఫీస్ నిర్మాణం చేపట్టండి ప్రజాధనం కాపాడండి అని వినతి పత్రం సమర్పించడం జరిగింది, అని ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బొట్టా చిన్నియాదవ్ తెలిపారు,ఈ కార్యక్రమంలో నూకాంబిక దేవస్థానం మాజీ చైర్మన్ బొడ్డేడ అప్పారావు మాట్లాడుతూ ,అనకాపల్లి పట్టణంలో సబ్ రిజిస్టర్ ఆఫీస్ బ్రిటిష్ వారి కాలంలో విశాలమైన సుమారు 50 సెంట్లు స్థలంలో రిజిస్టర్ ఆఫీస్ ఉండేదని అది ఆధునీకరించె భాగంగా గత ప్రభుత్వం హయాములో సుమారు రెండున్నర సంవత్సరాల కిందట శంకుస్థాపన చేశారు కానీ సబ్ రిజిస్టర్ ఆఫీస్ నిర్మాణం ఇప్పటికీ జరగలేదని ,నాలుగు రోడ్ల జంక్షన్ కి అతి సమీపంలో ఉన్న రిజిస్టర్ ఆఫీస్ కార్యాలయం ఒక బూత్ బంగ్లా లా తయారయిందని, అసాంఘిక కార్యక్రమాలకు నిలయం అయిపోయిందని ,దిన్ని పట్టించుకునే నాథుడే లేదు అని అన్నారు, కోట్ల రూపాయల విలువైన ఆస్తుల నిరుపయోగంగా పడి ఉండడం దారుణమని అన్నారు, ఆంధ్ర దళిత వేదిక జిల్లా అధ్యక్షులు సూదికొండ మాణిక్యాలరావు మాట్లాడుతూ రిజిస్టర్ ఆఫీస్ ను అద్దె భవనాల్లో నిర్వహణ చేస్తూ నెలకు సుమారు 70 వేల రూపాయల అద్దె చెల్లిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు మట్టా కుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొబ్బిలి గోవిందా యాదవ్, ఎస్సీ సంఘం నాయకుడు సారిక సన్యాసిరావు, యాదవ సంక్షేమ సంఘం నాయకుడు కిల్లాడ నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## 2014 వీధి వ్యాపారుల చట్టాన్ని వెంటనే అమలు చేయాలి

### ఏఐటీయూసీ జిల్లాకార్యదర్శికోన.లక్ష్మణ డిమాండ్



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 18 :** కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపారులకు చేసిన 2014చట్టాన్ని విశాఖ నగరంలో వెంటనే అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లాకార్యదర్శి కోన.లక్ష్మణడిమాండ్ చేశారుఆమన మాట్లాడుతూ చిల్లర వర్తకులకు మౌలిక సదుపాయాలతో కూడిన హాకర్ జోన్ లు నిర్మించాలని అందరికీ ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని వడ్డీలేని బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్మించిన ఇల్లుల లో 2శాతం ఇల్లులు చిల్లర వర్తకులకు కేటాయించాలని 2014లో చేసిన చట్టము విశాఖలో ఎక్కడ అమలు జరగలేదని మండిపడ్డారు .చట్టం అమలు కానందున టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ తొలగింపులు ,వేధింపులతో చిల్లర వర్తకులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారని ఆవేదన చెందారు .మరోవైపు పోలీస్ వారు పెట్టి కేసులు పెట్టి కోర్టులో హాజరు పరచి 200నుండి1000రు. లవరకు జరిమానా ,ఖర్చుల పేరుతో వసూలు చేసి చిల్లర వర్తకంలో ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారని విమర్శించారు .లాక్ డాన్ కాలంలో ఉపాధి కోల్పోయిన చిల్లర వర్తకులకు నెలకు పదివేల రూపాయలు జీవన భృతి ఇవ్వాలని ,6నెలలకు సరిపడా 16రకాల నిత్యావసర వస్తువులు రేషన్ డిపోల ద్వారా సరఫరా చేయాలని కరోనా వ్యాధికి గురైన చిల్లర వర్తకులకు అన్ని ప్రైవేటు ,ప్రభుత్వ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచిత వైద్యం అందించి ప్రాణ రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .లేనిపక్షంలో దశలవారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## వెల్ఫేర్ అసిస్టెంట్‌లపై పనిభారం తగ్గించండి

### ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన వెల్ఫేర్ అసిస్టెంట్లు



**నెల్లూరు, సెప్టెంబర్ 18 వార్తావళి:** సచివాలయాల లో పని చేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ లకు పనిభారం తగ్గించాలంటూ శుక్రవారం ఉదయగిరి మండలంలోని సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ లు శుక్రవారం ఉదయగిరి ఎంపీడీవో వీరాస్వామి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసిస్టెంట్ లు మాట్లాడుతూ సచివాలయాల లో డిజిటల్ అసిస్టెంట్ లు లేనిచోట వారి పని కూడా వెల్ఫేర్ అసిస్టెంట్ లపై పడుతుందని ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందజేస్తున్న నవరత్నాల పథకాలు పేద ప్రజలకు చేరటం లో జాప్యం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు, సంక్షేమ విద్య సహాయకులుగా వ్యవహరించే తాము సామాజిక పెన్షన్ల దగ్గరనుంచి అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో కీలక పాత్ర పోషించిన వలసి వస్తుందని డిజిటల్ అసిస్టెంట్ ల పని భారం కూడా తమ మీదే మోపడంతో సంక్షేమ పథకాల కార్యక్రమాలకు కొంత జాప్యం జరుగుతుందని దానితోపాటు గ్రామ స్థాయిలో రాజకీయ ఒత్తిళ్లు కూడా తనపై అధికంగా ఉంటున్నాయని ప్రభుత్వ బాధ్యతలు నిర్వర్తించడం , అర్హులైన వారికి పథకాలు అందేలా చేయడం తమ బాధ్యతగా చేసుకో పోతున్నామని రాజకీయ జోక్యంతో ఇబ్బందులు పడుతున్నామని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని సచివాలయాల సంక్షేమ విద్యా సహాయకులు పాల్గొన్నారు




# ఇంటింటికి మొక్కల పంపిణీ



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 18:** భారతీయ జనతా పార్టీ వైద్య విభాగం శ్రీ గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ ప్రకృతి చికిత్సాలయం మహారాణిపేట సహకారముతో భారత ప్రధాని శ్రీ నరేంద్రమోడీ 70వ జన్మదినోత్సవ సందర్భంగా సేవా సప్తాహంలో భాగముగా ఈ కార్యక్రమము బుద్ధవరపు గార్డెన్స్, కృష్ణానగర్‌లో ఇంటింటికీ మొక్కల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య విభాగం కన్వీనర్ శ్రీ రూపాకుల రవికుమార్ మాట్లాడుతూ మానవుని మనుగడకు ,జీవన విధానమునకు మొక్కలు ఎంతో సహకరిస్తాయని అన్నారు. మొక్కలను ప్రతి ఇంటిలోనూ పసిపిల్లల వలె పెంచాలని కోరారు. కాలుష్య నివారణకు దోహద పడతాయని అన్నారు. మొక్కల వలన ఆక్సిజన్, కలప, బొగ్గు, పండ్లు, పువ్వులు, పేపరు ,రబ్బరు మొదలగు వాటి ద్వారా మానవుని జీవనోపాధికి లబ్ధి చేకూరుతుంది అని ప్రకృతి ప్రసాదించిన సహజ సంపదలు చెట్లు, కొండలు ,నదులను అభివృద్ధి పేరుతో మానవుడు వాటిని కనుమరుగు చేస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీలక్ష్మి, మహేష్, 29 బీజేపీ అభ్యర్థి పల్లా చలపతిరావు, గేదెల శ్రీహరి, రాజబాబు డాక్టర్ లక్ష్మన్‌రావు, వంశీ కృష్ణ, ఝాన్సీ, రమణ ,మంగ, కొండమ్మ, రాము, బంగారమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఘనంగా మహా మృత్యుంజయ హోమం



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 18:** అల్లిపురం దరి కె ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కందుల నాగరాజు ఆధ్వ ర్యంలో కార్యాలయ ప్రాంగణంలో వైయస్ ఆర్ సీపీ నాయకులు ద్రోణంరాజు శ్రీనివాస్ పరిపూర్ణ ఆయుష్షును ఆరోగ్యాన్ని పొందాలని మహా మృత్యుంజయ హొమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి అతిథిగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం వి రాజశేఖర్ హాజరైనారు సాంప్రదాయ రీతిలో అర్చకులు మహా మృత్యుంజయ హొమం నిర్వహించారు అనంతరం కందుల నాగరాజు మాట్లాడుతూ ద్రోణంరాజు శ్రీనివాస్ పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని మరియు సంపూర్ణమైన ఆయుష్షను పొంది ప్రజల అందరి మధ్యలో ఆనందంగా జీవించాలని మహా మృత్యుంజయ హొమం నిర్వ హించినట్లు తెలిపారు అతిథిగా హాజరైన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం వి రాజశేఖర్ ప్రసంగిస్తూ దైవ అనుగ్రహం తో ద్రోణంరాజు శ్రీనివాస్ కి సంపూ ర్ణమైన ఆరోగ్యం ఆయుష్షు కలగాలని కోరారు సాంప్రదాయ రీతిలో నిర్వహించిన మహా మృత్యుంజయ హొమంలో కంటిముచ్చు తాతారావు లింగ శ్రీనివాస్ కొప్పుల వెంకట రావు కె రమేష్ నీలిబాబు మోహన్ లారా దేవ విజయ ఉమలు పాల్గొన్నారు పై కార్యక్రమం యావత్తు కందుల నాగరాజు ఆధ్వర్యంలో జరిగింది.

# టీవీఎస్ మోటార్ కంపెనీ లక్ష మాస్కులు విరాళం



**విశాఖపట్నం, వార్తావళి, సెప్టెంబర్ 18:** కోవిడ్-19 పై పోరాటానికి ఉపయోగపడే విధంగా టీవీఎస్ మోటారు కంపెనీ ద్వారా ఉచితంగా మాస్కులు పంపిణీ చేయ తలపెట్టారు. ఈమేరకు కంపెనీ ప్రతినిధి శ్రీనివాసన్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. సౌత్ కొరియా నుండి వచ్చిన ఒక లక్ష హెల్త్ మాస్కులను తమ సామాజిక సేవా విభాగం శ్రీనివాస్ సర్వీసెస్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ రాకుండా ఉండేందుకు గాను మాస్కులను ధరించడం, పారిశుద్ధ్యం, పరిశు భ్రతకు సంబందించి అత్యంత కఠినమైన నిబంధన లను ఆచరించడం, భౌతిక దూరం పాటిం చడం తప్పనిసరి అన్నారు. మానవ సమాజం ఎదుర్కొన్న అతి పెద్ద, అత్యంత తీవ్రమైన సవాళ్ళలో ఒకటిగా నిలిచిన కరోనా మహ మ్మారిని ఎదుర్కొనేందుకు 1 కొరియాకు చెందిన బ్లూఇండస్ కంపెనీ ఉత్పత్తి చేయగా భారత దేశంలో పంపిణీ నిమిత్తం ప్రత్యేకంగా సీఇవో జియాంగ్ చియాన్సెక్ అందించారని వెల్లడించారు.

# కోవిడ్ బాధిత పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం

## జిల్లా ఎస్పీ బి.రాజకుమారి



**జియ్యమ్మవలస, వార్తావళి, సెప్టెంబర్ 18:** జిల్లా పోలీసుశాఖలో పని చేస్తూ, ప్రతికూల పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తూ, ప్రజాసేవ చేస్తూ కోవిడ్ 19 బారిన పడిన పోలీసులు సంపూర్ణ ఆరోగ్యంతో శుక్రవారం విధులకు హాజరుకాగా, వారందరికి జిల్లా ఎస్పీ బి. రాజకుమారి సాదరంగా స్వాగతం పలికి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి. రాజకుమారి మాట్లాడుతూ క్లిష్ట పరిస్థితుల్లో కోవిడ్ 19 విధులను నిర్వహిస్తూ, కోవిడ్ బారిన పడిన పోలీసు ఉద్యోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నట్లుగా తెలిపారు. కరోనా బారిన పడిన పోలీసు ఉద్యోగుల్లో కొంతమంది కొద్ది రోజుల్లోనే స్వచ్ఛత పొందగా, మరికొంత మంది ఆసుపత్రిలో చేరి, ఊపిరి తీసుకొనేందుకు ఇబ్బందులు పడి, ఆక్సిజన్ అందించడంతో ప్రాణాలను నిలుపుకోగలిగారన్నారు. కోవిడ్ 19 బారిన పడి, స్వచ్ఛత పొందినప్పటికి తిరిగి మరికొన్ని అనారోగ్య సమస్యలకు గురవుతున్నారన్నట్లుగా తన దృష్టికి వచ్చిన కారణంగా పిటిసి వైద్యులు డా. పివికే శర్మ సహకారంతో వైద్య సలహాలను అందిస్తున్నామన్నారు. కోవిడ్ 19 చికిత్స పొంది విధుల్లోచేరిన పోలీసు సిబ్బంది ఆరోగ్యాన్ని పరీక్షించి, వైద్యపరమైన సలహాలను అందించి, డైట్‌ను సూచించడం జరిగిందన్నారు. కోవిడ్ 19 బారి నుండి బయటపడిన తరువాత ఏమైనా అనారోగ్య సమస్యలు తలెత్తినట్లయితే ఎటువంటి ఆలస్యం చెయ్యకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. అనారోగ్యంకు గురైన పోలీసుల పోస్టు కోవిడ్ చికిత్సకు కూడా ప్రత్యేక శ్రద్ధ కనబర్చి, పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. కోవిడ్ జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు వేడి నీరు త్రాగాలని, మాస్కులు, ఫేస్ షీల్డ్ ధరించాలని, బ్రీతింగు ఎక్సర్‌సైజ్‌లు, గార్గిలింగు, యోగా, శారీరక వ్యాయామాలు క్రమం తప్పకుండా చెయ్యాలని కోవిడ్ 19 బారిన పడిన పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ బి.రాజకుమారి సూచించారు. ఈ కార్యక్రమంలో డా. పివికే శర్మ, ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, వెల్ఫేర్ ఆర్ టివిఆర్ కుమార్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గన్నారు.

(మొదటిపేజి తరువాయి)

మంత్రి కుమారుడికి ఇచ్చిన కారు లంచం అన్నారు. మంత్రి కుమారుడికి కారు ఇవ్వాల్సిన అవసరం ఏంటి.. ఈఎస్ఐ స్కాంలో వారి ప్రమేయం ఉందని నిరూపిస్తామని తెలిపారు.

**ఉన్నతస్థాయి విచారణకు డిమాండ్**

మంత్రి జయరాంను తప్పించేందుకు కేసును పక్కదారి పట్టించారని అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. ఆధారాలు ఇస్తున్నాంమని, జయరాంపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి ప్రభుత్వం ఏ కమిటీ వేసినా.. ఆధారాలు సమర్పించేందుకు తాము సిద్ధమని ప్రకటించారు.

**ఏసీబీ కాల్ సెంటర్‌కు ఫోన్**

అయ్యన్నపాత్రుడు మీడియా ముందే ఏసీబీ కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. ఈఎస్ఐ ఇన్సూరెన్స్ కంపెనీలో అవినీతి జరిగిందని.. కుంభకోణంలో కార్మికశాఖ మంత్రి జయరాం, ఆయన కుమారుడు ఈశ్వర్ ప్రమేయం ఉందని చెప్పారు. మంత్రి జయరాం అవినీతికి సంబంధించి ఇవిగో ఆధారాలు అని పేర్కొన్నారు. కారు గిఫ్ట్ ఘటనపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కార్మికశాఖ మంత్రి జయరాంపై దర్యాప్తు జరిపించాలని కోరారు. నిజంగా సీఎం జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే మంత్రి జయరాంతో రాజీనామా చేయించాలని స్పష్టంచేశారు. అలాగే బీసీ నేతలపై ఊరికే ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

# ద్రోణంరాజు కోలుకోవాలని పూజలు



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 18:** విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు న్యూస్ ద్రోణంరాజు శ్రీనివాస్ ఆరోగ్యం బాగో లేక ఈ మధ్యకాలంలో కొన్ని కార్యక్రమాలకు రాలేకపోయారు ఆయన ఆరోగ్యం నుండి కోలుకోవాలని సర్వమత ప్రార్థనలు చేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ, వార్డు అధ్యక్షులు, కార్పొరేటర్ అభ్యర్థి, అలుపనకన కరెడ్డి. కొందరు నేతలు, కార్యకర్తలు మధ్య బంధం అవసరాలకు పరిమితమై వుంటాది. మరికొందరి బంధం ఆయా రాజకీయ పార్టీల క్రమశిక్షణ, నిబంధనలకు లోబడి వుంటది. కానీ విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ద్రోణం రాజు కుటుంబంతో వారి అభిమానుల బంధం రెండో తరంలోను హృదయాలకు హత్తుకునేలా వుంటుంది. దివంగత ద్రోణంరాజు సత్యనారాయణతో ఏర్పడిన బంధం తనయుడు ద్రోణం రాజు శ్రీనివాస్‌రావుతోనూ కొనసాగుతూనే వుంది. ద్రోణంరాజు శ్రీనివాసరావుగారుకి ఆరోగ్యం క్షీణించింది. తమ నాయకుడు త్వరగా కోలుకోవాలంటూ ఆయన అభిమానులు, వార్డు అధ్యక్షులు కార్పొరేటర్ అభ్యర్థి, అలుపన కనకరెడ్డి ఆధ్వర్యంలో పూర్ణామార్కెట్ దుర్గాలమ్మ గుడి వద్ద 101కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండావీది చర్చిలో గాజుల వీధి మసిదులో ప్రార్థన లు చేసి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 34వ, వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్, లింగం శ్రీనివాస్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ, వార్డు ప్రధాన కార్యదర్శి, ఆదివిష్ణురెడ్డి, వార్డు యూత్ ప్రెసిడెంట్, ఎస్ కె, యాసీన్, నౌషాద్, మహమ్మద్ అలీ, పెద్ద మూర్తి, చల్లా రావు, జి రమణ, విజయ్, దుర్గాప్రసాద్, లండ సుధా, చెన్నా లక్ష్మణరావు, సిహెచ్,శివ, బప్పి, గణేష్ నగేష్, శేఖర్, కొత్తిమీర రాజు, వెంకటరమణ, కృష్ణ, తులసి, తదితరులు పాల్గొన్నారు.

# కారు డ్రైవ్ చేస్తుంటే మాస్కు ధరించలేదని ఫైన్..

## రూ.10 లక్షల పరిహారం కోరుతూ పిటిషన్




న్యూఢిల్లీలో పోలీసులకు ఓ న్యాయవాది చుక్కలు చూపించాడు. కారులో ఒంటరిగా వెళుతున్న వ్యక్తికి మాస్కు ధరించలేదని ఢిల్లీ పోలీసులు అపరాధం వసూలు చేశారు. దీంతో చిర్రెత్తుకొచ్చిన ఆ వ్యక్తి నేరుగా ఢిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఒంటరిగా కారులో వెళుతుంటే మాస్క్ ధరించలేదని ఫైన్ వేసి, మానసికంగా వేధించారని, అందువల్ల తనకు 10 లక్షల రూపాయల అపరాధం చెల్లించేలా ఆదేశించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారణకు సహేతుకంగా ఉండటంతో ఢిల్లీ హైకోర్టు సైతం విచారణకు స్వీకరిస్తున్నట్టు పేర్కొంది. మరిన్ని వివరాల్లోకి వెళితే, న్యూఢిల్లీలో ఓ న్యాయవాది కారులో ప్రయాణిస్తున్న వేళ పోలీసులు ఆపారు. మాస్క్ లేకుండా బహిరంగ ప్రదేశంలో కారు నడుపుతున్నాడని ఆరోపిస్తూ, జరిమానా విధించారు. ఈ చర్యతో తన పరువు పోయిందని, తాను అన్ని నిబంధనలనూ పాటిస్తున్నానని చెబుతూ, కోర్టును ఆశ్రయించాడు. తాను తన సొంత కారులో ఒక్కడినే ఉన్నానని, అటువంటి సమయాల్లో మాస్క్ అవసరం లేదని కేంద్ర మార్గదర్శకాల్లో స్పష్టంగా ఉందని పిటిషనులో పేర్కొన్నారు. ప్రజల మధ్యకు వెళితే, తాను మాస్క్ ధరిస్తానని, ఒంటరిగా ఉన్న సమయంలో అది అవసరం లేదని అన్నాడు. తాను కరోనా నిబంధనలను అన్నిటినీ పాటిస్తున్నానని, అయినా తనను అన్యాయంగా పోలీసులు వేధించి, ఫైన్ కట్టించారని న్యాయమూర్తి దృష్టికి తీసుకొచ్చాడు. తనకు ఎంతో మానసిక ఒత్తిడి కలిగిందని, ఢిల్లీ పోలీసుల నుంచి తనకు రూ.10 లక్షలు పరిహారం ఇప్పించాలంటూ పేర్కొన్నారు. పైగా, తాను ఒంటరిగా ఉన్న వేళ, మాస్క్ ధరించక పోవడం ఇతరులకు హాని కలిగించినట్టు కాదని స్పష్టం చేశాడు. ఈ కేసును నవంబర్ 18న విచారిస్తామని జస్టిస్ నవీన్ చావ్లాతో కూడిన సింగిల్ బెంచ్ స్పష్టం చేసింది.



33వ వార్డులో శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస్ గారు ఆరోగ్యం కుదుట పడాలి అని శ్రీ శ్రీ శ్రీ నీలమ్మ వేపచెట్టు అమ్మ వారికి విశేష పూజలు చేసిన బ్రహ్మం శ్రీను శివ బొడ్డేటి ప్రసాదు గౌరీ శంకర్ గుణ చిన్ని కాల్ అమ్మ శివ హరి రేవంత్ కుమారి అనంత బీసెట్టి రాజుగారు వినయ్ రమ్య మరియు మరియు ద్రోణంరాజు గారు అభిమానులు.

**-వార్తావళి, విశాఖ దక్షిణం**

# విశాఖలో విచిత్రమైన చోరీ

**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 18:** దీవెనలు అందిస్తామని చెప్పి రూ.2లక్షలు మాయం చేశారు ఇద్దరు హిజ్రాలు. కళ్ళు తెరిచేలోపు డబ్బుతో ఉడాయించారు.. కేసు నమోదు చేసిన పోలీసులు ఇద్దర్ని అరెస్ట్ చేశారు. గాజువాకకు చెందిన బియ్యం వ్యాపారి మహేశ్వరరావు ఈనెల 11న అనకాపల్లి వెళ్లి రాత్రి 11.30 గంటలకు ఆటోలో డ్రైవర్‌తో కలిసి బయలుదేరారు. టోల్ గేటు దగ్గర ఆటో ఆపారు.. ఇంతలో ఇద్దరు హిజ్రాలు వచ్చి డబ్బులు అడిగారు. రూ.10 ఇవ్వగా తీసుకున్నారు.. తర్వాత డ్రామా మొదలు పెట్టారు.ఆటో దిగితే దీవిస్తామని వ్యాపారికి మాయ మాటలు చెప్పారు. బాధితుడు కిందికి దిగిన వెంటనే నిందితులిద్దరూ జేబులు వెతికారు.. అందులో ఉన్నరూ.2 లక్షలను గుంజుకుని పరారయ్యారు. బాధితుడు ఫిర్యాదు మేరకు దువ్వాడ పోలీసులు దర్యాప్తు చేశారు. నిందితుల కోసం గాలించి.. వారి వివరాలు సేకరించారు. ఇద్దర్ని అరెస్టు చేసి చోరీ డబ్బును స్వాధీనం చేసుకున్నారు.



విశాఖ పశ్చిమ నియోజకవర్గం 92వ వార్డు టైలర్స్ కాలనీలో వైయస్సార్ ఆసరా పథకం ద్వారా వచ్చిన డబ్బులతో మెప్మా యు.సి.డి.పి.డి వారి సహకారంతో ఏర్పాటుచేసిన కిరాణా షాపును స్థానిక నాయకులు బెహరా భాస్కరరావు, వార్డు అధ్యక్షులు మరియు పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించిన మీ డాక్టర్ : విజయ ప్రసాద్ మళ్ళ మాజీ ఎమ్మెల్యే విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్.

**- అర్జా రాజేష్, వార్తావళి ఫోటోగ్రాఫర్, విశాఖపట్నం**



విశాఖ తూర్పు నియోజకవర్గ పరిధిలో పెద్ద వాల్తేర్ గ్రామంలో వైయస్సార్ చేయూత క్రింద 18750 రూపాయలు కింద ఏదైతే వైయస్సార్ చేయూత డబ్బులు వచ్చాయా దానితో నూతన కిరాణా షాప్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమని విజయనిర్మల గారు,గేదాల నాగరాజు ఎపిడి మస్తాన్ బేబీ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

**- అర్జా రాజేష్, వార్తావళి ఫోటోగ్రాఫర్, విశాఖపట్నం**

# ఉరవకొండ మండలం, ఆమిద్యాల గ్రామం, మరో అరుదైన సూర్య దేవాలయం



అన్ని దేవాలయాలలో కన్నా సూర్యభగవానుని దేవాలయాలు చాలా అరుదైనదని చెప్పాలి. అయితే అనంతపురం జిల్లాలో సూర్యభగవానుని దేవాలయం అనగానే మనకు ముందుగా గుర్తుకొచ్చేది బూదగవి సూర్యదేవాలయం అయితే ఉరవకొండ మండలం లోనే మరో సూర్య దేవాలయానికి కూడా ఎంతో చరిత్ర వుంది. అదే లిఆమిద్యాల గ్రామంలి లోని పురాతన శ్రీసూర్యదేవాలయం. ఈ అరుదైన ఆలయం గూర్చి విశేషాలను మనం ఇప్పుడు తెలుసుకుందాం. అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామంలో ఉన్న చారిత్రాత్మకత, పురాతన చరిత్ర కల్గిన దేవాలయాలు భక్తులను అలరిస్తున్నాయి. ఎంతో చరిత్ర కల్గిన పురాతన దేవాలయాలు ఒకే చోట నెలవై ఉన్నాయి. అందులో సప్త అశ్వ వాహనంపై కొలువైన అరుదైన శ్రీసూర్యదేవాలయం ఇక్కడే ఉండడం విశేషంగా చెప్పవచ్చు. ఇదే ఆలయంలో వైష్ణవ, శైవ దేవాలయాలుండడం మరో అరుదైన విషయం.

**ఆలయ చరిత్ర... :**

శిలాసనాలు ఉన్నప్పటికీ వాటిని తర్జుమా చేసేవారు లేకపోవడంతో గ్రామస్తులు, అర్చకులు తెలిసిన వివరాల ప్రకారం క్రీ.శ 1200-1300 కాలంలో చోళ రాజుల వంశానికి చెందిన రాజు ఆమిద్యాల గ్రామంలో దేవాలయాన్ని నిర్మించినట్లు తెలుస్తోంది. ఇక్కడ చెన్నకేశవ స్వామి ఆలయంగా పిలవబడుతున్న ఈఆలయంలో శివ - కేశవులు విగ్రహాలతో పాటు అరుదైన శ్రీసూర్య నారాయణుడి విగ్రహం కూడా ఉంది. గతంలో ఈ దేవాలయం ఎంతో ఆదరణ పొందినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆలన పాలన లేక అవి శిథిలావస్థకు చేరింది. అయితే గ్రామస్తుల ఉమ్మడి కృషి ఫలితంగా 2017 నుండి తిరిగి అన్ని పూజలు ప్రారంభమయ్యాయి. ఇప్పుడు మరింత అభివృద్ధి చేయాలని తలంపుతో గ్రామ పెద్దలు కమిటిగా ఏర్పడి కృషి చేస్తున్నారు.

**పశ్చిమాభి ముఖంగా సూర్య భగవానుడు:**

ఏక్కడైన సూర్య భగవానుడు తూర్పు అభిముఖంగా కొలువు దీరి వుంటారు. మన దేశంలో కోణార్క్ కానీ, మన రాష్ట్రంలో అరసవెల్లిలో కానీ అలాగే కొలువు దీరాడు. కానీ ఆమిద్యాల గ్రామంలో సూర్య నారాయ ణుడు పశ్చిమ దిశగా కొలువై ఉండడం ఆశ్చర్యం కలిగిస్తుంది. పశ్చిమాభి ముఖంగా ఉన్న సూర్య భగవానుడి ఆలయం ప్రపంచంలో ఇదొక్కటే అని చెబుతున్నారు.

**ఆరోగ్య ప్రదాత :**

ఇక్కడి సూర్య భగవానుడిని దర్శించుకుంటే ఎటు వంటి అనారోగ్యలైన నయమవుతావని గ్రామస్తుల నమ్మకం.అంతే కాక ఉద్యోగ ప్రదాత కూడా అని అంటున్నారు.

**ఎలా చేరుకోవాలి ??? :**

ఆమిద్యాల గ్రామంలో ఉన్న సూర్య దేవాలయం అనంతపురం నుండి 50 కిలోమీటర్లు. ఉరవకొండ పట్టణం నుండి తొమ్మిది కిలోమీటర్ల దూరంలో ఉంది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహొబిలంకు కేవలం ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ఆలయంకు బస్సుల సౌకర్యం ఉంది.

Printed, Published and Owned by B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh.
Editor B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh. Email : bulusu009@gmail.com, Cell : 8500159006